# పాఠశాల నాయకులు – నాయకత్వ శైలులు

## SCHOOL LEADERS – LEADERSHIP STYLES


**రచయిత**

ప్రొ. వనజా మహాదాసు,
విద్య మరియు శిక్షణ విభాగం,
మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం,
హైదరాబాద్.

**అనువాదం**

వి. నీరజ, ఎస్.జి.టి.
జి.పి.ఎస్. సెయింట్ పీటర్స్, హైదరాబాద్.

**ఎడిటింగ్**

డా. ఎస్. సురేష్ బాబు, కన్సల్టెంట్, స్కూల్ లీడర్షిప్ అకాడమీ,
ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాద్.



2022-23

స్కూల్ లీడర్షిప్ అకాడమీ
ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాద్.

నేషనల్ సెంటర్ ఫర్ స్కూల్ లీడర్షిప్,
ఎన్.ఐ.ఇ.పి.ఎ. (NCSL-NIEPA), న్యూఢిల్లీ.

## అభ్యసన అంశాలు

1. పరిచయం

2. నాయకత్వం అంటే ఏమిటి?

3. నాయకత్వ శైలులు

4. భారతీయ ఉపాధ్యాయులు మరియు నాయకత్వ శైలులు

5. ప్రధానోపాధ్యాయులు - నాయకత్వ శైలులు

## పరిచయం

ఈ వాక్యాన్ని పూర్తి చేయండి. నాయకుడంటే

.......................................................................................................................................................

.......................................................................................................................................................

## మీ జవాబు ఏమిటి?

i. పదవి ద్వారా వచ్చిన అధికారమున్నవారు.
ii. వ్యవస్థలో నాకంటే పై ర్యాంకులో ఉన్నవారెవరైనా
iii. ఆఫీసులో తనకంటూ ఒక గది కలిగి, అత్యధిక జీతం తీసుకునేవారు.
iv. అనుచరులలో భావోద్వేగం మరియు స్ఫూర్తిని రగిలించేవారు.
v. దార్శనికతను కలిగి దానిని సాధించుకునే పద్ధతి తెలిసినవారు.
vi. తన జట్టు లక్ష్యాన్ని సాధించడంలో మద్దతు, సాధనాలు ఉన్నాయని నమ్మకం కల్పించేవారు.
vii. ఇతరులను ప్రోత్సహించి/ స్ఫూర్తిని కలిగించి/ ప్రభావితం చేయగల శక్తి ఉన్నవారు.

**గమనిక:** ఇవి సాంప్రదాయ దృక్కోణాలు కావచ్చు, కానీ ఎవరైనా నాయకులు కాగలరని గుర్తించడం ముఖ్యం. అవును అంటే మీరు కూడా కావచ్చు.

మౌలికంగా, ఒక నాయకుడు, ఇతరుల చర్యలను, ప్రవర్తనలను ప్రభావితం చేయగలిగిన వాడు. నాయకుడంటే ఒక బాధ్యతను మోస్తున్న వ్యక్తి. ఇతరులను తనను అనుసరించేలా ఒప్పించగలిగిన వ్యక్తి. ఒక గొప్ప నాయకుడు ఇతరులలో నమ్మకాన్ని కలిగించి వారిని చర్యలు చేపట్టేలా ప్రేరేపిస్తాడు. ఈ వ్యక్తి ఏదైనా ఒక శాఖాధికారి కూడా కావచ్చు. కానీ దీనిని తప్పుగా అర్థం చేసుకోకూడదు. సీనియారిటీ ఉన్నవాళ్ళే. నాయకులవుతారని దీని అర్థం ఎంత మాత్రము కాదు. మీరు ఒక జట్టుకు ప్రతి రోజూ నాయకత్వం వహించకపోయినా, అవసరమైనప్పుడల్లా నాయకత్వ భూమికను పోషించవలసి ఉంటుంది. వేర్వేరు పనులు చేసే జట్లకు నాయకత్వం వహించవలసి రావచ్చు లేదా ఒక సమావేశానికి ఆతిథ్యం ఇవ్వవలసి రావచ్చు. మీరు నాయకత్వ పాత్రను సమర్థవంతంగా పోషించడానికి ఇవి మీకు అవకాశాలు. మీరు ఏవిధంగా నాయకత్వ వహించారు అనడానికి ఇవి ఉదాహరణలుగా నిలుస్తాయి. మీలోని నాయకత్వ లక్షణాలు, నాయకత్వ శైలి ఉబికి వచ్చే కొన్ని సందర్భాలు కూడా ఉంటాయి. ప్రస్తుతం మీకు అధికారికంగా నాయకత్వ పాత్ర లేదు. కనుక ఈ పద్ధతులను నాకు సంబంధించినవి కావులే అని కొట్టి పారేయకండి.

“నాయకత్వం అంటే ఏమిటి” అనే ప్రశ్నకు ఒక్క సమాధాన మాత్రమే లేదు. ఉన్నా సరిపోదు ఎందుకంటే నాయకత్వం అనేది పుట్టుకతో రావడం, రాకపోవడం ఉండదు. అది సమయంతో పాటు మెరుగుపడే ఒక శక్తివంతమైన నైపుణ్యం. గొప్ప నాయకులు ఒక్క దారిని అనుసరించుట లేదా ఒకే రకమైన వ్యక్తిత్వాన్ని కలిగి ఉండరు. నిజానికి మీకు తెలియకుండానే మీ జీవితంలో ఎన్నోసార్లు నాయకత్వం వహించి ఉంటారు. ఆ విషయం మీకు అప్పుడు తెలియకపోయి ఉండవచ్చు. అయితే ఒక మంచి నాయకుడంటే ఎవరు? మరి ఆ నైపుణ్యాలను పదునుపెట్టి, మీ కోసం, మీ వృత్తిలో, మీ జీవితంలో వాటిని ఎలా ఉపయోగించుకోవాలి? నాయకత్వమంటే ఒక ప్రత్యేక లక్ష్యాన్ని సాధించేందుకు ఒక బృందాన్ని ప్రేరేపించగల సామర్థ్యం ఉన్నవారు.

సాధారణంగా వ్యాపార సందర్భాలలో/ నేపథ్యంలో చర్చిస్తారు. కానీ ఒక వ్యక్తిగా మీ జీవితాన్ని ఎలా ముందుకు నడిపిస్తారు అనేది కూడా నాయకత్వం కిందకే వస్తుంది. నాయకత్వం నిర్వచనం ఏమిటంటే లక్ష్యాలను సాధించే దిశగా ఇతరులను ప్రభావితం చేయడం, ప్రేరేపించడం తమను తాముగా మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దడానికి వారికి సాయం చేయడం, వారి నైపుణ్యాలను పెంపొందించడం.

మీరు ఒక నాయకుడిగా ఉండాలంటే, సి.ఇ.ఓ. గా, మేనేజరుగా లేదా టీం లీడరుగా ఉండవలసిన అవసరం లేదు. నాయకత్వం అంటే ఎవరైనా సాధించగల నైపుణ్యాల సమాహారం. ఒక నిర్దిష్ట మనస్తత్వం కలిగి ఉండడం. నాయకత్వం అంటే సున్నా మిగిలే సమీకరణం కాదు. ఒక వ్యక్తి తన నాయకత్వ శక్తులను వెలికి తీసినపుడు, అది ఇతరుల నాయకత్వ అవకాశాలను బలోపేతం చేస్తుందే తప్ప ఆ అవకాశాలను దెబ్బతీయదు. ఎందుకంటే నాయకత్వం అంతిమ నిర్వచనం ఏమిటంటే ఇతరులు సమర్థవంతమైన నాయకులు కావడానికి, వారికి సాధికారత కల్పించడం. అందుకే ఎందరో దిగ్గజ నాయకులు తమ విజయానికి కారణం తమను తీర్చిదిద్దిన వారే అని చెబుతారు. ఒక వ్యక్తి తన నాయకత్వ పాత్రను పోషించడం మొదలుపెట్టినపుడు, అప్పటికే నాయకత్వ కళలో ప్రావీణ్యం సంపాదించిన ఇతర నాయకులతో సంబంధాలు ఏర్పరచుకోవడం ఆరంభిస్తారు. నాయకత్వం గురించిన ఒక దురభిప్రాయం ఏమిటంటే అది పుట్టుకతో వస్తుందని – ప్రపంచంలోని గొప్ప నాయకులు, ఇతరుల కన్నా మెరుగ్గా నాయకత్వం వహించడానికి కారణం వారిలో ఉన్న అంతర్గత సమ్మోహన శక్తి అని కానీ ఇది పూర్తిగా నిజం కాదు.

## అయితే, నాయకత్వం అంటే ఏమిటి?

నాయకత్వం అనేది మీరు నియమించబడిన పదవి కాదు. ఇది ఒక శాశ్వతమైన మార్పును తేవడం కోసం మీరు నిరంతరం మెరుగుపరచుకోగల ఒక నైపుణ్యం, ఒక సాధనం. నాయకత్వం అనేది మీకు పుట్టుకతో వచ్చిందో రానిదో కాదు. అది మీరు కాలక్రమేణా వృద్ధిపరచుకోగల ఒక సృజనాత్మక

నైపుణ్యం. మీరు ఫార్చ్యూన్ 500 కంపెనీకి సీ.ఇ.ఓ. అయినా కాకున్నా లేదా పేరుకుపోయిన పనులను చేసేందుకు ప్రయత్నిస్తున్న ఒక కాలేజీ విద్యార్థి అయినా నాయకత్వం అంటే మీ జీవితంలో, మీ చుట్టూ ఉన్న వ్యక్తుల జీవితాలలో సానుకూలమైన, శాశ్వతమైన మార్పును సృష్టించి, దానిని కొనసాగించడానికి, అద్భుతమైన నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి మీ నాయకత్వానికి ప్రతి రోజూ పని చెప్పండి. దాని వల్ల మీ యొక్క ప్రభావం పెరగడాన్ని మీరు గమనిస్తారు. ఆలోచన, కేవలం ఒక ఆలోచన మాత్రానికే పరిమితం కాకుండా మీరు ప్రభావశీలిగా మారి, మీ బృందాన్ని ప్రభావితం చేసి, ఆ ఆలోచనకు ఆచరణ రూపం కల్పించకపోతే ఆ ఆలోచన నశించిపోతుంది.

## క్విజ్ టైమ్

మీ నాయకత్వ నైపుణ్యాలు ఎంత బాగున్నాయి?

https://worldclassteams.com

ప్రతీ వాక్యాన్ని చదివి అది అవునో, కాదో రాయండి.

| క్ర.సం. | వాక్యం | అవును/ కాదు |
|---|---|---|
| 1 | మీరు నిర్వహిస్తున్న పాత్రకు సంబంధించి కీలకమైన పనులను పూర్తి చేయడానికి ప్రతి రోజూ మీరు సమయాన్ని కేటాయిస్తున్నారా? | |
| 2 | మీరు చాలా ప్రశ్నలు అడుగుతారని అందరికీ తెలుసా? | |
| 3 | ఇతర వ్యక్తులను ప్రభావితం చేయడం మీకు బలాలలో ఒకటా? | |
| 4 | కీలక భాగస్వాములు మీ ఆలోచనలను 80% కంటే ఎక్కువ ఆమోదిస్తారా? | |
| 5 | మీరు తప్పు చేసినపుడు, మీ ఆందోళనను త్వరగా తొలగించగలరా? | |
| 6 | మీరు సమావేశాలలో మాట్లాడేదాని కంటే ఎక్కువగా వింటారా? | |
| 7 | కష్టమైన సంభాషణల కోసం మీరు పూర్తిగా సిద్ధమవుతున్నారా? | |
| 8 | మీ బృందం నుండి మీరు ఆశించే పని పద్ధతులను మీరు ఆచరించి చూపిస్తున్నారా? | |

| క్ర.సం. | వాక్యం | అవును/ కాదు |
|---|---|---|
| 9 | ప్రత్యేక పరిస్థితులలో తప్ప, రాత్రి పూట ఇ-మెయిల్/ సందేశాలను మీరు పంపించడానికి వ్యతిరేకమా? | |
| 10 | మీ సమావేశాలు ఎల్లప్పుడూ స్పష్టమైన, ప్రయోజన ఫలితాలను కలిగి ఉండి, సమయానుసారంగా జరుగుతాయా? | |
| 11 | సానుకూల అభిప్రాయాన్ని తెలియజేసిన వ్యక్తులకు కృతజ్ఞతలు తెలిపి అభినందిస్తారా? లేదా ఇది నా పని వంటి పద బంధాలను ఉపయోగిస్తూ తక్కువ చేసి మాట్లాడుతారా? | |
| 12 | మీ సంస్థల ఉద్దేశ్యాన్ని బలంగా విశ్వసిస్తూ మీ బృందంతో సానుకూలంగా దాని గురించి మాట్లాడుతుంటారా? | |

క్విజ్ ను పూర్తి చేసినందుకు అభినందనలు.

అవును అని రాసినవి ఎన్నో లెక్కించండి.

మీ మొత్తం 'అవును'ల సంఖ్య = .......................

## మీ క్విజ్ ఫలితాలను వివరించడం

ఒకవేళ మీ స్కోరు,

8 నుండి 10 అయితే, మీరు బాగా చేశారు! మీ బృందం, సహచరులు మిమ్మల్ని అద్భుతమైన నాయకుడిగా చూస్తారు. మీరు చేసే చక్కటి పనిని కొనసాగించండి.

6 నుండి 7 అయితే, మీరు ఒక సమర్థుడైన నాయకుడు. కానీ పైకి వెళ్ళలేరు. మీ నాయకత్వ సామర్థ్యాన్ని మెరుగుపర్చుకోవడానికి, ఈ సంవత్సరం మీరేం చర్యలు తీసుకోబోతున్నారు?

5 లేదా అంతకంటే తక్కువ అయితే, మీ ఉద్దేశ్యాలకు, మీ చర్యలకు పోలిక లేదు. ఎక్కువ శాతం సరిపోలడం లేదు.

## నాయకత్వ శైలులు

అన్ని సందర్భాలలో నాయకులు ఒకే శైలిని కలిగి ఉంటారా? లేదా ఉత్తమ ఫలితాలను సాధించడానికి విభిన్న నాయకత్వ శైలులను ఉపయోగించుకునే సౌలభ్యం ఉండాలా? ఈ ప్రశ్నల సమాధానాల కోసం అలాగే మీకు తగిన నాయకత్వ శైలిని కనుక్కోవడం కోసం మరింతగా చదువుదాం. సాధించవలసిన లక్ష్యాలను నిర్దేశించి, వాటి అమలుకు ప్రణాళికలను రచించి మార్గదర్శనం చేయడమే నాయకత్వ శైలి లేదా నాయకత్వ రకాలు. అదే సమయంలో వారు తమ కింద పనిచేసే సిబ్బందికి ప్రోత్సాహం, భాగస్వామ్యం ప్రభావం, ప్రేరణ కలిగిస్తారు.

మంచి నాయకుడు అంటే మీరు ప్రతి ఉద్యోగికి ఒకే నాయకత్వ శైలిని వర్తింపజేయడం మాత్రం కాదు. మీరు వారి స్థాయికి తగిన నాయకత్వం ఎంపిక చేసుకోవాలి. చాలా మందికి ఈ విషయం తెలియక జట్టును మేనేజ్ చేయడంలో విఫలమవుతూ ఉంటారు. ఉదాహరణకు వారు కొత్త సిబ్బందికి ఎక్కువ లక్ష్యాలను నిర్దేశిస్తారు లేదా మంచిగా పనిచేసే సిబ్బందికి చురుకుగా ఉండడానికి సృజనాత్మకతతో కూడిన తగిన పని చేయడానికి అవకాశాలను ఇవ్వరు. ఇందువల్ల కింది స్థాయి ఉద్యోగుల్లో నమ్మకం లేకపోవడం లేదా విధేయులుగా ఉండడం జరుగుతుంది. కానీ వారు తమ పూర్తి సామర్థ్యంతో పని చేసేందుకు సౌకర్యంగా ఉందనుకోరు. అందువల్ల మీరు మానవ వనరులను ఎక్కువగా ఉపయోగించుకోవాలంటే లేదా ఉత్తమ పనితీరు కలిగిన జట్లను (ప్రతిభ, తెలివితేటలు, ఉత్సాహం) నిర్మించాలనుకుంటే నాయకులు వివిధ రకాల నాయకత్వం గురించి లోతైన అవగాహన కలిగి ఉండాలి. అంతేగాక వాటిని జట్లకు ఎలా వర్తింపజేయాలి అనేది కూడా తెలుసుకొని ఉండాలి. దానికి తోడు మీరు ఏ రకమైన నాయకుడిగా సరిపోతారో తెలుసుకోవడం వలన ఈ కింది ప్రయోజనాలు ఉన్నాయి.

1. ఒకటి అవసరమైన నాయకత్వం నైపుణ్యాలను బలోపేతం చేసుకోవడం.
2. భావప్రసారం పరస్పర సహకారం మెరుగుపరుచుకోవడం.
3. ఉద్యోగుల నిమగ్నత పరిపుష్టిని (feedback) పెంచడం.
4. జట్టు పనితీరును మెరుగుపరచడం
5. ఉద్యోగులను ఎక్కువ కాలం సంస్థలలో ఉంచుకోగలగడం.

## సాధారణ నాయకత్వ శైలి ఉదాహరణలు

### 1. భాగస్వామ్య నాయకత్వం (participative leadership) ఉదాహరణ

భాగస్వామ్య నాయకత్వాన్నే ప్రజాస్వామ్య నాయకత్వం అని కూడా అంటారు. ఈ నాయకత్వ శైలిలో జట్టు సభ్యులు నిర్ణయం తీసుకునే ప్రక్రియలో ఎక్కువగా పాల్గొంటారు. ప్రజాస్వామ్య నాయకత్వంలో వ్యక్తులు పూర్తి స్వేచ్ఛతో చర్చించవచ్చు. తమ అభిప్రాయాలను పంచుకోవచ్చు. బృంద సమానత్వం, ఆలోచనలు పంచుకోవడంపై దృష్టి కేంద్రీకరించినప్పటికీ, తుది అభిప్రాయానికి ప్రాథమిక బాధ్యత

నాయకుడిదే అయి ఉంటుంది. జట్టు ఉత్పాదకతను మెరుగుపరచడానికి, ఉమ్మడి లక్ష్యాలను సాధించడంలో సహకరించడానికి సభ్యుల సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి, నైతికతను పెంపొందించడానికి, అంతర్గత ఐక్యతను వృద్ధి చేయడానికి భాగస్వామ్య నాయకత్వం ఒక సమర్థవంతమైన మేనేజ్మెంట్ శైలి. ఈ నాయకత్వ విధానాన్ని ప్రైవేటు వ్యాపారాలు, పాఠశాలలు, ప్రభుత్వ ఏజెన్సీల వరకు దేనికైనా వర్తింపజేయవచ్చు.

**నిజజీవిత ఉదాహరణలు:**

జార్జి వాషింగ్టన్ యూ.ఎస్. ప్రభుత్వానికి మార్గదర్శనం చేసే విషయానికొస్తే వాషింగ్టన్ ఎంతో ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించేవాడు. అతను తన ఉద్యోగుల కోసం బలమైన నాయకులను నియమించడం ద్వారా తన ప్రజాస్వామ్య నాయకత్వ శైలి యొక్క ప్రారంభ సంకేతాలను చూపించాడు. మూడవసారి అధ్యక్షుడిగా కొనసాగు కూడదన్న అతని నిర్ణయం ప్రజాస్వామ్య నాయకత్వానికి ఉదాహరణగా నిలిచింది. బాధ్యతలను ఎప్పుడూ ఇతరులకు అప్పగించాలి అతనికి బాగా తెలుసు.

**2. నిరంకుశ నాయకత్వ (autocratic leadership) నాయకత్వ ఉదాహరణ**

ఈ నాయకత్వ శాఖలో నాయకుడి వద్ద అధికారమంతా ఉంటుంది. అలాగే నిర్ణయాలు కూడా అతనే తీసుకుంటాడు. ఉద్యోగుల సూచనలను కూడా వినకుండా వారికి పనులను కేటాయించి, అవి ఎలా చేయాలో చూపిస్తారు. వారు తమ సొంత సంకల్పంతో సంస్థలను, వ్యాపారాలను నిర్వహిస్తారు. సభ్యుల ఇష్టాలను, చొరవను తిరస్కరిస్తారు. ఈ అధికార నాయకత్వ శైలి పని సామర్థ్యాన్ని పరిమితం చేస్తుందని, జట్టులో ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టిస్తుందని ఎన్నో అభిప్రాయాలు ఉన్నాయి. ఈ శైలి అంటే కేవలం ఉద్యోగులను నిరంతరం మందలించడం మాత్రమే కాదు. దీనిని సరిగ్గా వర్తింపజేస్తే ఈ శైలి ఎంతో సమర్థవంతంగా పనిచేస్తుంది.

**నిజజీవిత ఉదాహరణలు (ఎలస్ మాస్క్, స్టీవ్ జాబ్స్):**

i) ఎల్లన్ మస్క్: ఇనుప పిడికిలి బిగిస్తాడని ప్రసిద్ధి చెందాడు. తమ పరిధి దాటిన ఉద్యోగులను తొలగిస్తానని బహిరంగంగానే బెదిరిస్తాడు.

ii) స్టీవ్ జాబ్స్: ఆపిల్ కంపెనీ అధినేత. చాలా నిష్ణాతుడైన మేనేజర్. అతిగా నియంత్రిస్తాడని అతనికి పేరుంది. అతని నిరంకుశ శైలి కారణంగా అతను కొంత కాలం తొలగించబడ్డాడు.

**3) లావాదేవీల (transactional leadership) నాయకత్వ ఉదాహరణ**

ట్రాన్సాక్షనల్ నాయకత్వం నియంత్రించడం నిర్వహించడం, స్వల్పకాలిక ప్రాజెక్టు, ప్రచారాలపై దృష్టి పెడుతుంది. ఈ శైలిలో నాయకులు తమ ఉద్యోగులను రివార్డులు, శిక్షలు, ప్రోత్సాహకాల ద్వారా ప్రేరేపిస్తారు. సబార్డినేట్లు పనిని సరిగ్గా పూర్తిచేస్తే లేదా ఆశించిన దానికన్నా మెరుగ్గా చేస్తే వారికి ప్రోత్సాహకాలు లభిస్తాయి. దానికి విరుద్ధంగా ఉద్యోగులు సమర్ధవంతంగా పనిచేయకపోతే వారికి జరిమానా విధించబడుతుంది.

**నిజజీవిత ఉదాహరణ (హోవార్డ్ షుల్ట్జ్):**

హోవార్డ్ షుల్ట్జ్ (Howard Schultz) 1986 నుండి 2000 వరకు, అలాగే 2008 నుండి 2017 వరకు స్టార్ బక్స్ కాఫీకి చైర్మన్, సి.ఈ.ఓ.గా ఉన్నారు. అతను ఒక చిన్న స్థానిక కాఫీ చైన్ ను ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధ బ్రాండ్లలో ఒకటిగా మార్చేశాడు. అధికారం, విధేయత, ఉద్యోగస్తుల శిక్షణ, స్థిరత్వం, ఉద్యోగి ప్రేరణ, అదనపు ప్రయోజనాలు.... ఇవన్నీ షుల్ట్జ్ తన కంపెనీ ఉద్యోగుల నుండి ఆశించే విలువలు.

**4. లైసేజ్ ఫేర్ నాయకత్వ శైలి ఉదాహరణ (నియంత్రణ కనిష్ట స్థాయిలో ఉండే నాయకత్వ శైలి)**

నాయకత్వ శైలిలో లైసేజ్ ఫేర్ అత్యంత ఉదారంగా ఉండే శైలి. లైసేజ్ ఫేర్ ఫ్రెంచ్ పదం. దాని అర్థం వారిని పని చేయనివ్వండి. ఉదాహరణకు ఒక స్టార్టప్ కంపెనీలో ఒక ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తవ్వాలి లేదా ఎన్ని గంటలు పని చేయాలి అనే విషయంలో డైరెక్టర్ ఎటువంటి సాధారణ నియమాలు, విధానాలు రూపొందించరు. వారు తమ ఉద్యోగులపై పూర్తి నమ్మకం ఉంచుతారు. అలాగే దాదాపు వారి సమయం అంతా కంపెనీని నడపడానికి ఉపయోగిస్తారు. డెలిగేటివ్ (delegative) నాయకత్వం అని కూడా పిలవబడే లైసేజ్ ఫేర్ నాయకత్వ శైలి జట్టులోని ప్రతి సభ్యునికి నిర్ణయాలు తీసుకునే చొరవను కల్పిస్తుంది. ఇక్కడ ప్రతి ఉద్యోగిని చేయి పట్టుకొని నడిపించే పద్ధతి ఉండదు. భాగస్వామ్య నాయకత్వానికి దీనికి కొన్ని సారూప్యతలు ఉన్నాయి. ఉద్యోగుల అభిప్రాయాలకు ఇక్కడ విలువనిస్తారు. అలాగే నిర్ణయాలు కూడా సమిష్టిగా తీసుకుంటారు. డెలిగేటివ్ నాయకత్వంలో ఉద్యోగులు తమ ఆవిష్కరణలకు ప్రోత్సాహకాలు పొందే అవకాశం ఉంటుంది. ఇందువల్ల ఉద్యోగులకు అత్యంత సంతృప్తినిచ్చే సానుకూల వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఉద్యోగులకు తాము విలువైన వారమనే భావన కలుగజేస్తుంది. అయితే భాగస్వామ్య నాయకత్వం లాగానే డెలిగేటివ్ నాయకత్వం కూడా తక్కువ ఫలితాలనే సాధిస్తుంది. నిర్ణయాలు తీసుకోవడం ఎక్కువ మంది చేతుల్లో ఉంటే నిర్ణయం తీసుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది.

**నిజ జీవిత ఉదాహరణలు:**

i) వారన్ బఫెట్: అమెరికా పెట్టుబడిదారుడు అయిన వారెన్ బఫెట్ బెర్క్ షైర్ హ్యాథ్-వే 1970 నుండి సీ.ఈ.ఓ.గా ఉన్నాడు. తన ఉద్యోగులు తమ సొంత నిర్ణయాలు తీసుకొని తమ సమస్యలను తామే పరిష్కరించుకునే సాధికారతను పొందే విధానం కారణంగా ఇతను డెలిగేటివ్ నాయకుడిగా ప్రసిద్ధి చెందాడు.

ii) విక్టోరియా మహారాణి: యునైటెడ్ కింగ్డమ్ లో విక్టోరియా నాయకత్వ శైలిని ప్రోత్సహించడానికి తరచూ వాడిన వాక్యం "తమకు తాము సాయం చేసుకునే వారికి స్వర్గం సహాయపడుతుంది." చాలా మంది వ్యక్తులు తమ నైపుణ్యాలు, ప్రతిభను ఉపయోగించి ఆ రోజుల్లో అత్యంత శక్తివంతమైన దేశాలలో ఒకదానిని సృష్టించడానికి కష్టపడ్డారు కనుక ఆ యుగాన్ని వ్యక్తివాద (individualism) యుగమని కూడా పిలుస్తారు.

**5) పరివర్తన నాయకత్వ (transformational leadership) శైలి ఉదాహరణలు**

పేరు సూచిస్తున్నట్లుగానే ట్రాన్స్ఫర్మేషన్ నాయకులు ఎల్లప్పుడూ రూపాంతరం చెందడానికి, వృద్ధి చెందడానికి సిద్ధంగా ఉంటారు. ఉద్యోగులకు వారం/ నెల వారీగా సాధించడానికి పనులు, లక్ష్యాలు కేటాయిస్తారు. ఆరంభంలో లక్ష్యాలు సులభంగానే అనిపించినప్పటికీ నాయకులు గడువు తేదీలను వేగంగా పెట్టవచ్చు లేదా మరింత సవాలుగా ఉన్న లక్ష్యాలను, ముఖ్యంగా సీనియర్ ఉద్యోగుల కోసం ముందుకు పెట్టవచ్చు. ఎదగాలన్న ఆలోచన ఉన్న కంపెనీలకు ఈ శైలి ఎక్కువగా సిఫార్సు చేయబడుతుంది. ఎందుకంటే ఈ శైలిలో ఉద్యోగులు తమ పూర్తి సామర్థ్యం మేర పనిచేసేలా ప్రేరణ పొందుతారు. ఈ విధానం అమలుపరిచేటప్పుడు కొత్త బాధ్యతలను నెరవేర్చడానికి శిక్షణ పొందాలి.

**నిజ జీవిత ఉదాహరణ:**

రతన్ టాటా గ్రూప్ చైర్మన్ ఇమిరటస్ (Emeritus) పరివర్తనకు, క్రమశిక్షణ కలిగిన అగ్రశ్రేణి నాయకుడిగా ప్రసిద్ధి చెందారు. రతన్ టాటా తన రెండు దశాబ్దాల పాలనలో టాటా గ్రూపును గ్లోబల్ బ్రాండుగా స్థాపించారు. అతని సమర్థ నాయకత్వం వలన అతని కంపెనీ బయటి వారికి కూడా ఎంతో లాభం కలిగింది. అదేవిధంగా తన సంస్థ వెలుపలి వ్యక్తులను కూడా అతను ఎంతో ప్రభావితం చేశాడు. పరిశ్రమల స్థాపన, వాణిజ్యంలో అతను సాధించిన ప్రగతికి అతనిని 2000 సంవత్సరంలో పద్మభూషణ్, 2008 సంవత్సరంలో పద్మ విభూషణ్ అవార్డులు సాధించాడు. రతన్ టాటా ప్రగతిశీలత అతని వ్యాపార నిర్ణయాలలో స్పష్టంగా కనిపించింది. 'ప్రజల కారు'గా పేరుపొందిన 'నానో కారు' దానికి నిదర్శనం.

ఈ దార్శనికుడు తన నాయకత్వంలో ప్రపంచ సంస్థలైన దేవూ మోటార్స్ (Daewoo motors), ల్యాండ్ రోవర్, జాగ్వార్ వంటి సంస్థలను కొనుగోలు చేశాడు. 26/11 దాడులలో ప్రతికూలంగా ప్రభావితమైన 80 తాజ్ ఉద్యోగుల కుటుంబాలను అతను వ్యక్తిగతంగా సందర్శించి తన మానవత్వాన్ని చాటుకున్నాడు. అత్యుత్తమ నిర్ణయాలు తీసుకునే వ్యక్తిగా రతన్ టాటా నిజాయితీకి జీవితాంతం అభ్యసనకు పెద్దపీట వేస్తారు. అతను అనేక విధాలుగా ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచారు.

i) బరాక్ ఒబామా: పరివర్తన శైలిలో వైట్ హౌస్ నిర్వాహణను బరాక్ ఒబామా ప్రసిద్ధి చెందాడు. ఆయన కోసం పనిచేసే ప్రతి ఒక్కరిని తమ ఆలోచనలను మెరుగుదలకై స్వేచ్ఛగా అభిప్రాయాలను పంచుకోమని ప్రోత్సహిస్తాడు. అతను మార్పుకు భయపడడు. తనతో పని చేసే ప్రతి ఒక్కరిని అందుకు ప్రోత్సహిస్తాడు.

**6) ఆకర్షణీయమైన లేదా తేజోమయమైన (ఛరిష్మాటిక్) నాయకత్వం శైలి**

మంచి తేజస్సు కలిగిన వ్యక్తిని మీరు ఎప్పుడైనా కలిశారా? తేజోమయమైన నాయకులు తమ తేజస్సుతో అద్భుతాలు చేయగలరు. ఈ నాయకులు వారి భావప్రసారాన్ని, ప్రోత్సాహాన్ని తమ వ్యక్తిత్వ బలాలను ఒక ఉమ్మడి లక్ష్యం సాధించే దిశగా ఇతరుల ప్రవర్తనను ప్రేరేపించేందుకు వాడుతారు. ఈ నాయకత్వ సామర్థ్యం, నాయకుని వాక్చాతుర్యం, తమ మిషన్ పై అతనికున్న దృఢ నమ్మకం, తన అనుచరులు, తనతో పని చేసేవారు కూడా అదే స్థాయిలో నమ్మగలిగేలా చేయగల సమర్థతపై ఈ నాయకత్వ సామర్థ్యం ఆధారపడి ఉంటుంది.

**నిజజీవిత ఉదాహరణ (అడాల్ఫ్ హిట్లర్):**

ప్రపంచం అత్యంతగా ద్వేషించిన వ్యక్తులలో ఒకరిగా పేరుపొందిన అడాల్ఫ్ హిట్లర్ తనకున్న కొన్ని ప్రత్యేక నైపుణ్యాల వలన అధికారానికి రాగలిగాడు. ఈ ప్రత్యేక నైపుణ్యాలు ఒక తేజోమయమైన నాయకుడి కీలక లక్షణం. హిట్లర్ తన అనుచరులను జర్మన్లు ఎర్గో జాతి, ఆర్యన్లకు ప్రత్యక్ష వారసులని, మిగతా వారందరి కంటే మెరుగైన వారిని పదేపదే పునర్బలనం చేసేవాడు. ఈ ఆకర్షణీయమైన నాయకత్వ లక్షణాలను ఉపయోగించి జర్మన్లు ఓడిపోవడానికి యూదులే కారణమని నమ్మించాడు.

**7) బ్యూరోక్రాటిక్ నాయకత్వం**

బ్యూరోక్రాటిక్ నాయకత్వం కంపెనీ అవసరాలకు ప్రాధాన్యమిస్తుంది. బృంద సభ్యులు అనుసరించే ఖచ్చితమైన నియమాలపై ఆధారపడుతుంది. సాధారణంగా ఎంతో కాలం క్రితం ఏర్పడిన పరిశ్రమలలో, అప్పటివారు రూపొందించి నియమాలు ఉంటాయి. తప్పులు జరగడానికి తక్కువ ఆస్కారమున్న పరిశ్రమలలో ఈ నాయకత్వ శైలి లాభదాయకంగా ఉంటుంది. ప్రతి ఉద్యోగి బాధ్యతలు, తమ జాబ్ లేదా తమ పాత్ర ద్వారా నిర్వహించబడి ఉంటాయి కనుక ఇది అమలు చేయడం సులభం. కానీ “ఎప్పటి నుండో ఉన్న పద్ధతి” అని ఎప్పుడూ అవే చేస్తే అది బృందాన్ని, కంపెనీని పాడు చేసేందుకు, వెనుకబడేలా చేసేందుకు అవకాశాలు ఉన్నాయి.

**నిజ జీవిత ఉదాహరణ (మెక్ డొనాల్డ్స్):**

ఈ నాయకత్వ శైలి స్వభావం వలన బ్యూరోక్రాటిక్ నాయకులు తమ పని చేసే వ్యాపారాల కోసం చేసిన పనులనే మళ్లీ మళ్లీ చేయవలసి వస్తుంది. పనులు ఎప్పుడూ ఒక లాగానే చేసే వ్యాపారానికి ఉదాహరణ మెక్ డొనాల్డ్స్. వారి నాయకత్వ బృందం మారుతూ ఉన్నప్పటికీ వారు వ్యాపారాన్ని అదే ధోరణిలో నడుపుతారు. ఎందుకంటే వారి విజయానికి కొలమానం లాభాలే. వ్యాపారం లాభదాయకంగా ఉన్నంతకాలం వాటాదారులు సంతోషంగా ఉంటారు. కంపెనీ విజయవంతమైనదిగా వర్గీకరించబడుతుంది. చివరికి కస్టమర్లు ప్రతిసారి అదే అనుభవాన్ని పొందుతారు. అందుకే మెక్ డొనాల్డ్స్ ఫ్రాంఛైజీని కొనే వ్యాపారవేత్తలు తమ శాఖను నడిపేటప్పుడు ఈ కఠినమైన నియమాలు, నిబంధనలను కచ్చితంగా పాటించాలని భావిస్తారు.

**8) సేవకుల సర్వెంట్ నాయకత్వం సేవకుల**

నాయకత్వం వ్యక్తి కంటే జట్టు విలువకు ప్రాధాన్యమిస్తుంది. అలాగే సేవక నాయకుడు తన వ్యక్తిగత అజెండాలను పక్కనపెట్టి జట్టు (కంపెనీ) అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తారు. సేవక నాయకులు తమ వల్ల వీలైనంత బృందానికి సేవ చేస్తారు. జట్టులోని ప్రతి ఒక్కరు సంతోషంగా, సంతోషకరంగా ఉండేలా చూసుకుంటారు. తమ నిస్వార్థ స్వభావం కారణంగా సర్వెంట్ లీడర్లు తమ జట్టులో ప్రతిభను గుర్తించి, వారిని కొత్త శిఖరాలకు చేర్చడంలో ఆనందం పొందుతారు. ఇది అద్భుతమైన పని వాతావరణాన్ని సృష్టించి, ఉద్యోగులలో సంతృప్తిని పెంచుతుంది. జట్టుకు సేవ చేయడంపై దృష్టిని పెట్టడం వలన సర్వెంట్ లీడర్లు అధికారం లేనివారిగా కనిపించడం వలన వారిని తక్కువ అంచనా వేయడం జరగవచ్చు.

**నిజజీవిత ఉదాహరణ:**

“Leaders eat last: Why some teams pull together and others don't” అనే పుస్తక రచయిత, నాయకత్వ నిపుణుడు, అయిన సైమన్ సినెక్ ఈ నాయకత్వ శైలినే బలంగా నమ్ముతారు.

**నాయకత్వ శైలి మదింపు**

ఈ నాయకత్వ శైలి మదింపు ద్వారా మీరు, మీ నాయకత్వ శైలిని మరింత దగ్గరగా తెలుసుకునే అవకాశం ఉంది. ఇక్కడున్న ప్రశ్నలు మిమ్మల్ని మీరు మరింతగా అర్థం చేసుకునే అవకాశం కల్పిస్తాయి. మీరు అధికారిక లేదా ప్రజాస్వామిక, వ్యూహాత్మక లేదా వినూత్న, కఠినంగా లేదా సౌకర్యవంతంగా ఉద్యోగి కేంద్రీకృత లేదా లక్ష్య కేంద్రీకృతమైన నాయకులా? ఒక నిర్దిష్ట నాయకత్వ శైలికి కావలసిన కీలక అంశాల గురించి తెలుపుతాయి. అన్ని ప్రశ్నలను చదివి, మిమ్మల్ని ఉత్తమంగా వర్ణించే వాక్యం (statement) పక్కన అవును / కాదు అని గుర్తు పెట్టండి.

| క్ర.సం. | ప్రశ్న | అవును / కాదు |
|---|---|---|
| 1 | ఒక గొప్ప ఆలోచన కంటే స్వల్పకాలిక, కార్యసాధకమైన లక్ష్యాలు వేగవంతమైన ఫలితాలు, విశ్వసనీయతను మీరు నమ్ముతారా? | |
| 2 | మీకంటే ముందు పని చేసినవారు అమలు చేసిన విధానాన్ని అనుసరించడం మీకు సౌకర్యంగా ఉందా? | |
| 3 | మీ ప్రభావాన్ని ఇంకొకటి ఏదీ భర్తీ చేయలేదని మీరు నమ్ముతారా? | |
| 4 | సంస్థ పోకడలను, బలాలను అర్థం చేసుకోవడానికి, ప్రతి జట్టుకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించడానికి, మీరు మీ సిబ్బందితో వ్యక్తిగతంగా కలవాలనుకుంటున్నారా? | |
| 5 | మీరు మీ సిబ్బందితో ప్రతి వ్యక్తి బలాలు, బలహీనతలు, ప్రేరణలను మదింపు చేసేంత అంకితభావంతో ఉన్నారా? | |
| 6 | మీరు మీ ఉద్యోగులపై పూర్తి అధికారాన్ని కలిగి ఉన్నారని భావిస్తున్నారా? మీ ఆలోచనలకు ఇతరుల ఆలోచన కంటే ఎక్కువ విలువనిస్తున్నారా? | |
| 7 | నిర్ణయాలు తీసుకునే సిబ్బందిపై మీరు పూర్తి నమ్మకాన్ని ఉంచగలరా? | |
| 8 | పూర్తి నియంత్రణ, పూర్తిగా స్వేచ్ఛనిచ్చే ప్రక్రియ మధ్యలో ఎక్కడో మీ నాయకత్వ శైలి ఉందా? | |
| 9 | మీరు ఆకర్షణకు, ఒప్పించే శక్తికి పేరు పొందారా? | |
| 10 | ఎటువంటి అవరోధాలైనా అధిగమించడానికి మీకు ఒక పెద్ద దార్శనికతను కలిగి ఉన్నారా? | |
| 11 | నాకంటే నా సిబ్బంది ముందు అన్న ఆలోచనను కలిగి ఉండి సిబ్బంది, వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాల పట్ల శ్రద్ధ వహిస్తారా? | |

**మీ ప్రతిస్పందనను అర్థం చేసుకోండి**

1. ఒకవేళ అవును అయితే, మీరు ట్రాన్సాక్షనల్ నాయకత్వ పాత్రకు తగినవారు కావచ్చు. ఈ శైలి నిర్దిష్ట లక్ష్యాలను ఛేదించే సంస్థలు, బృందాలకు గొప్పగా సరిపోతుంది. ఈ సంస్థలు శ్రామిక శక్తి నుండి గరిష్టంగా పనిని తీసుకొని నిర్దిష్ట లక్ష్యాలను ఛేదిస్తాయి. సంక్షిప్తంగా చెప్పాలంటే ట్రాన్సాక్షనల్ లీడర్ ముందుగానే ప్రోత్సాహకాల జాబితాను తయారు చేసుకుని, సంస్థ లక్ష్యాలను సాధించే ఉత్తమ అర్హత ఉన్న వ్యక్తులను

నియమించుకుంటారు. మేధోమథనంతో ఆలోచనలు రేకెత్తించడం, గొప్ప వ్యాపార విస్తరణ వ్యూహాలను రూపొందించడం లాంటి ఉత్పాదకత లేని వాటితో సమయాన్ని వారు వృథా చేయరు.

2. బాగా పని చేసే వ్యక్తికి ఆర్థిక రూపంలో ప్రోత్సాహకాలు ఇచ్చినట్లే వైఫల్యాన్ని క్రమశిక్షణా చర్యతో శిక్షిస్తారు. ఇలాంటి బాహ్య ప్రేరణతో నడిచే వ్యవస్థతో మీరు సమతుల్యత ఉండాలని మీరు ఎక్కువగా కోరుకుంటారు.

స్పష్టంగా నిర్దేశించబడిన పనులతో కూడిన మీ ప్రాజెక్టులో ఊహాజనితాలను తొలగించాలన్నా, ప్రాజెక్టు విజయానికి మీరు కొంత మార్గదర్శనం చేయవలసి ఉంటుంది. అందుకు మీరు పేస్ సెట్టర్ నాయకత్వ శైలిలా కాకుండా ట్రాన్సాక్షనల్ నాయకుడిగా ఉండవచ్చు.

3. అవును, అయితే మీరు మీ సంస్థకు పూర్తి విధేయులు. సంస్థలో ఉన్న రోజువారి విధానాలపై వాటి సమర్థతపై మీకు పూర్తి నమ్మకం ఉంది. రాసిపెట్టుకున్న నియమాలను ఉద్యోగులు కచ్చితంగా పాటించేటట్లు వివరాల ఆధారిత ప్రాధాన్యతనిస్తూ ప్రేరణ కలిగిన వ్యక్తులు. మీరు ఒక బ్యూరోక్రాటిక్ నాయకుడిగా చక్కగా సరిపోతారు.

ఆర్థిక, రవాణా, ఆరోగ్య, ప్రభుత్వ లేదా ఇతర నియంత్రిత పరిశ్రమలలో పనిచేస్తున్న వ్యక్తిగా ఒక సోపాన క్రమంలో (hierarchy) వ్యక్తులు చేసే విధులను నిర్ధారించే వ్యక్తి మీరే కావచ్చు. మీ నుండి, మీ కింద పని చేసేవారి నుండి పని పట్ల, సంస్థ పట్ల దృఢమైన నిబద్ధత, అలాగే సంకల్పాన్ని ఆశిస్తారు. ముందస్తుగా ప్రణాళిక వేయడం, మీ ఎంపికల ప్రభావం ఎలా ఉంటుందో అంచనా వేయడం వ్యాపారవేత్తల ముఖ్య లక్షణాలలో ఒకటి. ఈ లక్షణం వలన ఆధునిక వ్యూహాత్మక నాయకుడు (strategic leader), బ్యూరోక్రాట్ నాయకుడిలా ఫలితం సాధించే నిర్ణయాలు తీసుకునే నాయకుడితో పోలిక కలిగి ఉంటాడు. కానీ ఆధునిక వ్యూహాత్మక నాయకుడు ఎక్కువగా అంచనా వేయడంతో పాటు వినూత్న పోకడలు కలిగి ఉంటాడు.

4. అవును, అయితే మీరు ఒక నిరంకుశ నాయకుడు (autocratic leader) ఎందుకంటే నిరంకుశ నాయకుడు తన ప్రభావాన్ని ఎవరు భర్తీ చేయలేరని, సంస్థను ముందుకు నడిపించడంలో తన పాత్రే కీలకమని భావిస్తాడు. అదే సమయంలో బ్యూరోక్రాట్ లీడర్ కు తన సొంత ప్రాముఖ్యత కంటే సంస్థ పట్ల విధేయతే ఎక్కువ ఉంటుంది.

5. అవును, అయితే పరివర్తన నాయకుడిగా (transformational leader) ముందు వ్యవస్థ రూపాన్ని, విభాగాల్లో ఉద్యోగులను ముందు విద్యార్థిగా అధ్యయనం చేసి తర్వాత ఉపాధ్యాయుడిగా ముందుకెళ్లడమనేది వీరి విధానం. ముందుగా వ్యవస్థలతో పరిచయం ఏర్పడిన తర్వాత, ఏవైనా బలహీనతలను అధిగమించడానికి అలాగే ప్రతి జట్టు ఒక పెద్ద లక్ష్యం కోసం అందరూ సమానంగా కృషి చేయడానికి మేధోపరమైన సవాల్ విసరడానికి ఒక స్పష్టమైన వ్యూహాన్ని రచిస్తారు.

కోచింగ్ నాయకుల మాదిరిగానే మీరు కూడా వ్యక్తులు తమకు తాము సవాలు విసురుకోవడాన్ని ప్రోత్సహిస్తారు. కానీ వీరు ప్రతి ఉద్యోగిపై ప్రత్యేక దృష్టి పెట్టరు ఎందుకంటే అందువలన వారు సాధించాలనుకున్న పెద్ద లక్ష్యం నుండి దృష్టి మళ్ళుతుందని, అందుకు బదులుగా ఒక పరివర్తన నాయకుడు ప్రోత్సాహం వ్యక్తిగత సంబంధాల ద్వారా ప్రతి శాఖ మనోబలాన్ని పెంపొందింపజేస్తూ ప్రతి జట్టు మరింత మెరుగవడానికి మార్గాలను అన్వేషిస్తుంటాడు. ప్రతి వ్యక్తి తన పరిధిని పెంచుకునేలా వారికి సాధికారతనిస్తాడు.

6. ప్రతి సభ్యుని బలాలు, బలహీనతలు మరియు ప్రేరణలను విశ్లేషించడానికి సమయం వెచ్చించడం ద్వారా జట్టులోని ప్రతి వ్యక్తి నుండి ఉత్తమమైన వాటిని బయటకు తీసుకురావడానికి మీరు సిద్ధంగా ఉంటే, దాని తర్వాత క్రమం తప్పని పరిపుష్టిని (feedback) ఇస్తూ వారు స్మార్ట్ లక్ష్యాలను సాధించేలా మీరు మార్గదర్శనం చేస్తానంటే మీరు కోచింగ్ నాయకుడు కోచింగ్ లీడర్ పాత్రకు సరిగ్గా సరిపోతారు.

ఉద్యోగులకు జ్ఞానాన్ని / సమాచారాన్ని ఇవ్వడం, దానిని వారే కనుగొనేలా ప్రశ్నలు వేసి వారు ఒక నిర్ధారణకు వచ్చేలా చేయడం మధ్య కోచింగ్ నాయకుడు సమతుల్యత పాటిస్తాడు. అలాగే వారి అభ్యసన ప్రక్రియను చురుకుగా పరీక్షించి, వారెంత ప్రగతి సాధించారో నిరంతరం feedback ఇస్తుంటాడు.

పరివర్తన నాయకత్వ వ్యవస్థలో లాగానే కోచింగ్ నాయకుడు కూడా స్వేచ్ఛగా ఆలోచించడానికి, విశ్వాసంతో కూడిన జట్టు వాతావరణాన్ని పెంపొందించుకోవడానికి సాధికారత కలిగిస్తాడు. అంతేకాక ప్రతి ఉద్యోగి నైపుణ్యాలను మదింపు చేయడానికి, వ్యూహాలను రచించడానికి కూడా సమయాన్ని సమంగా కేటాయిస్తారు. నాయకత్వ శైలి మదింపు సాధనాల గురించి మాట్లాడినప్పుడు కొన్ని ప్రశ్నలు ఉత్పన్నమవుతాయి. ఉదాహరణకు మీ ఉద్యోగుల బలాలు, బలహీనతలను ఎలా చూస్తారు? ఈ మదింపు జరగడం వలన మేనేజ్మెంట్ లో ఏ నాయకత్వ శైలి ఉంటే ప్రతి రోజు అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చో తెలుస్తుంది.

7. ఒకవేళ మీరు మిలిటరీ కమాండర్ లాగా వ్యవహరిస్తే మీ సంస్థకు ఉత్తమ ఫలితాలు వస్తాయని నమ్ముతున్నట్లయితే మీరు ఆటోక్రాటిక్ నాయకుడిగా చక్కగా సరిపోతారు.

భారీ పరిశ్రమలకు సరిగ్గా సరిపోయే నిరంకుశ నాయకులు, అత్యంత వ్యవస్థీకృత వాతావరణం సమర్ధతను నమ్ముతారు దానికి విలువనిస్తారు. అనుభవం లేని నిరుద్యోగులుండి వారు నిర్దేశిత లక్ష్యాలను సాధించడానికి అవసరమైన నైపుణ్యాలను నేర్చుకోవల్సినపుడు వారికి నాయకుడి నుండి నిశిత పర్యవేక్షణ అవసరమయ్యే సంస్థల్లో ఈ నాయకత్వ శైలి బాగా పనికొస్తుంది.

ఏం చేయాలో మాత్రమే కాక ఎలా చేయాలో కూడా మీరే నిర్దేశించాలనుకుంటున్నారా, అవునంటే మీ ఆత్మవిశ్వాసం, మీ ఉద్యోగుల వ్యతిరేక అభిప్రాయాల పట్ల అయిష్టత, ముందుగానే ఏర్పడిన వ్యవస్థ పట్ల విధేయత క్లుప్తమైన మీ భావప్రసారం, అయినట్లయితే మిమ్మల్ని ఒక నిరంకుశ నాయకుడిగా ఎంపిక కావడానికి అవకాశాలు హెచ్చు.

8. నాయకత్వంలో హ్యాండ్స్ ఆఫ్ విధానం (నేరుగా తన ప్రమేయం లేకుండా) లైసేజ్ ఫేర్ నాయకత్వ శైలిలో ఉంది. దీని ద్వారా నాయకుడు తన ఉద్యోగులకు సాధనాలు, వనరులు సమకూరుస్తాడు. వీటిని ఉపయోగించి ఉద్యోగులు ప్రతి పనిని మైక్రో మేనేజ్మెంట్ లేకుండా చేయాలి.

ఎక్కువ అనుభవం కలిగి, శిక్షణ పొందిన నిపుణులున్న బృందంతో సరైన విధంగా పని చేయాలని, దానితో పాటు సంస్థలోని ఇతర అంశాలపైన కూడా దృష్టి పెట్టాలని చూస్తున్న మేనేజరు మీరైతే ఈ లైసేజ్ ఫేర్ నాయకత్వ విధానం కోసమే మీరు ఎదురు చూస్తుండవచ్చు.

ఏదైనా ప్రాజెక్టు రూపకల్పన ప్రక్రియలో మీరు కేవలం ఆరంభంలో-చివరలో మాత్రమే కల్పించుకుంటానంటే లేదా మీ ఉద్యోగులు తీసుకునే నిర్ణయాల పట్ల మీకు నమ్మకం ఉంటే, మీరు ఒక లైసేజ్ ఫేర్ నాయకుడిలా స్వయంప్రతిపత్తి కలిగిన పని వాతావరణాన్ని సృష్టించగలరు. మీ జట్టులో నాయకత్వ లక్షణాలను పెంపొందించగలరు.

మీ నాయకత్వ శైలి పూర్తి నియంత్రణ, పూర్తి స్వేచ్ఛ మధ్యలో ఎక్కడో ఉంటుందా? అయితే మీరు ప్రజాస్వామ్య నాయకత్వ శైలిని పరిగణించండి (భాగస్వామ్య నాయకత్వం అని కూడా అంటారు). ఇది నిరంకుశ, లైసేజ్ ఫేర్ నాయకత్వ శైలుల స్పెక్ట్రమ్ లో మధ్యలో ఉంటుంది.

నాయకుడెవరో స్పష్టంగా తెలిసే మౌలిక సంస్థాగత నిర్మాణాన్ని ఇష్టపడుతూ మీ జట్ల నుండి ఆలోచనలను ఆహ్వానిస్తూ ప్రతి సూచన విలువను చర్చిస్తున్నట్లయితే మీరు ప్రజాస్వామిక నాయకత్వ పాత్రకు సరిపోతారు.

మీరు ఏ నాయకత్వ శైలిని ఎంచుకున్నారన్న దానితో సంబంధం లేకుండా మీ ఉద్యోగులకు వారి ఆలోచనలను పంచుకునే అధికారాన్ని ఇవ్వడం నాయకత్వ లక్షణాలలో అతి ముఖ్యమైనది. అది నాయకున్ని పూర్తి జట్టును మరింత శక్తివంతం చేస్తుంది.

నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో మీ ఉద్యోగులకు అవకాశం ఇవ్వడం, మీ లక్ష్యాల గురించి మీ జట్టుతో స్పష్టంగా చర్చించడం, చర్చలను ప్రోత్సహిస్తూ ఉత్తమ ఆలోచనలను వెలికి తీయడం, విభిన్న వ్యక్తుల ఆలోచనలు ఒకదానికొకటి పూర్తి చేసేలా మధ్యవర్తిగా సూక్ష్మ దృష్టి కలిగి ఉండడం. ఇవన్నీ మీరు గొప్ప ప్రజాస్వామ్య నాయకుడిగా ఎదగడానికి బలమైన పునాదిని ఏర్పరుస్తాయి.

అధిక స్థాయిలో ఉద్యోగుల భాగస్వామ్యం, సంతృప్తి సాధించడానికి ఆపాదించబడిన నాయకత్వ శైలి ఇది.

9. మీకు మీ మొత్తం జట్టు ధ్యాసను మీ వైపు తిప్పుకోగలను అన్న నమ్మకం, ఆకర్షణ మీకున్నట్లయితే, సంప్రదాయ పద్ధతులకు భిన్నమైన శైలిని మీరు అనుసరించగలిగితే ఈ (ఛరిష్మాటిక్) ఆకర్షణీయ నాయకుడి పాత్రకు మీరు సరైన అభ్యర్థి.

వాక్చాతుర్యం, కథలు చెప్పే నైపుణ్యం, ఆశావాదం, విశ్వాసం, కొద్దిగా హాస్యం కలిస్తే ఆకర్షణీయమైన నాయకులు అత్యంత బలమైన నాయకులు. వారు తమ ఉద్యోగులలో ఆత్మవిశ్వాసం పెంపొందేటట్లు వారి ఆలోచనలను పంచుకునేటట్లు ఒప్పించగలరు.

ముందుగా రూపుదిద్దుకున్న ఆలోచనలను ఇతరులతో పంచుకునేటప్పుడు ఆకర్షణీయమైన నాయకులు దానికి తగిన మార్పులు చేస్తారు. ఉద్యోగులకు తమలో కానీ, ప్రణాళికలో కానీ ఏదైనా సమస్య కనిపిస్తే, దాని పరిష్కారం ఎలా కనుగొనాలో ప్రత్యామ్నాయ దారులను వెతికేలా ఉద్యోగులను ప్రోత్సహిస్తారు.

మీ ఆలోచనలను ధైర్యంగా, పూర్తి విశ్వాసంతో, పట్టుదలతో చెప్పగలిగి మీ ఉద్యోగుల ద్వారా ముందుకెళ్లే శక్తిని పొందుతూ వ్యూహాలలో ఏవైనా సమస్యలు ఉంటే దానిని ఉత్సాహంతో అధిగమిస్తూంటే, మీరు ఆకర్షణీయమైన నాయకుడిగా ఉండడానికి తగిన వారు.

10. ప్రజలు / వ్యక్తులు ఏ నాయకుడిని అనుసరిస్తారు అనేది ఈ రెండు నాయకత్వాల శైలిలో వ్యత్యాసంలో ఉంది. ఆకర్షణీయమైన నాయకుడు తన వ్యక్తిత్వంతో ప్రేక్షకులను ఆకర్షించి, తన ప్రభావాన్ని ఉపయోగించి, ఒక ఆలోచనను ఒప్పించే ప్రయత్నం చేస్తారు. మరోవైపు దార్శనికత కలిగిన నాయకుడు తన దార్శనికతను వివరిస్తూ ప్రేక్షకులను ఆకర్షించే ప్రయత్నం చేస్తాడు. వీటి నడుమ ఉన్న పోలికల వలన ఈ రెండు నాయకత్వ శైలులను తరచుగా కలిపి చూస్తారు.

తమకున్న విజన్ ను ప్రజల చేత ఒప్పించి తాము ఆ విజన్ ప్రతిరూపంగా ఉంటారో, అలాంటి నాయకులు ఈ రెండు శైలులను మిళితం చేసి ఆకర్షణీయమైన దార్శనికులుగా పనిచేస్తున్నారు. వేగంగా ఎదుగుతున్న ఒక చిన్న సంస్థ ఇంచార్జి అయినా లేదా కార్పొరేట్ పునర్వ్యవస్థీకరణ జరుగుతున్న పెద్ద సంస్థలో పనిచేస్తున్నా, మీరు వ్యూహాత్మకంగా రిస్కు తీసుకుంటున్నా, వినూత్నంగా, ఉత్సాహంగా మీ విజన్ పై మీ ఆలోచనలను పట్టు విడవకుండా చెప్పగలుగుతున్నా మీరు ఒక దర్శనికత కలిగిన నాయకుడిగా ఉంటారు.

11. ఉద్యోగులను వ్యక్తిగతంగా, వృత్తిపరంగా సంతృప్తిపరిచినప్పుడే వారు అత్యుత్తమంగా పనిచేస్తారని నమ్మకంతో ఉంటారు సేవక నాయకులు (సర్వెంట్ లీడర్స్).

మీ జట్టు నైపుణ్యాలను పెంచడానికి, విజయాలను ఎక్కువ చేయడానికి, స్ఫూర్తి నిండిన పద్ధతిలో సహకారాన్ని నిమగ్నతను ప్రోత్సహించడానికి, మీ జట్టు ఎదుగుదలకు మీరు వ్యక్తిగతంగా శ్రద్ధ తీసుకుంటే మీరే 'సేవక నాయకుడి'గా ఎదుగుతారు.

## భారతీయ ఉపాధ్యాయులు మరియు నాయకత్వ శైలులు

1. శ్రీకృష్ణుడు: ఒక నాయకుడు, వీరుడు, రక్షకుడు, గురువు, తత్వవేత్త ,స్నేహితుడు అందరూ ఒకే వ్యక్తిలో ఉన్నారనడానికి ఇది ఒక గొప్ప ఉదాహరణ. అన్ని కాలాలలో అత్యంత ఆచరణాత్మక ప్రభువులలో కృష్ణుడు ఒకడు; అందరికీ విలువైన పాఠాలు నేర్పిన ఉత్తమ మేనేజర్, నాయకుడు. శ్రీకృష్ణుడు భగవద్గీతలో భక్తి, కర్మ సిద్ధాంతాలను వ్యాప్తి చేశాడు. భగవద్గీత అనేక ముఖ్యమైన నిర్వహణ పాఠాలను (management lessons) అందరికీ వివరిస్తుంది.

శ్రీకృష్ణుడు కురుక్షేత్ర (మహాభారతం) మహా సంగ్రామం ద్వారా ధర్మం, కర్మల అత్యున్నత జ్ఞానాన్ని అందరికీ అందించాడు. యుద్ధం ప్రారంభించే ముందు అర్జునుడికి ఆయన చేసిన బోధనలు భగవద్గీత కథనాన్ని రూపొందించాయి. ఈ బోధనలు పాండవ యువరాజు అర్జునుడు, అతని మార్గదర్శి, రథసారధి అయిన శ్రీకృష్ణుని మధ్య సంభాషణ రూపంలో ఉన్నాయి. అతను అర్జునుడికి యోధుని కర్తవ్యాన్ని నిర్వహించమని, ఇది అతని ధర్మమని, సరైన పాలనను స్థాపించడానికి ధర్మబద్ధమైన యుద్ధంలో పోరాడమని,మార్గనిర్దేశం చేశాడు.

శ్రీకృష్ణుడు పరమాత్మ (supreme self) యోగా ఉద్దేశ్యాన్ని, కర్మను, ఆత్మకు, భౌతిక శరీరానికి మధ్య వ్యత్యాసాన్ని వెలుగులోకి తెచ్చాడు.

**మేనేజ్మెంట్ గురువుగా కృష్ణుడు:** శ్రీకృష్ణుడు యుక్తిలోనిష్ణాతుడు అతని నుండి నేర్చుకోవలసినవి చాలా ఉన్నాయి. నాయకులకు ఉపయోగపడే కొన్నిమేనేజ్మెంట్ వ్యూహాలు క్రింది విధంగా ఉన్నాయి.

## మీ అభ్యసనాన్ని పంచుకోండి

నిజమైన మేనేజర్ లేదా నాయకుడు తప్పనిసరిగా తమ అభ్యసనాన్నిఇతరులతో పంచుకోవాలి. ఒక సామెతలో చెప్పినట్లు ఇతరులతో పంచుకున్నప్పుడు జ్ఞానం పెరుగుతుంది, జ్ఞానాన్ని అన్వయించడం అన్నింటికంటే ఉత్తమమైన పని.

'సర్వజ్ఞ'గా పిలవబడే కృష్ణుడు - తన ఆలోచనలను ఇతరులతో పంచుకోవడానికి ఎప్పుడూ వెనుకాడలేదు.

అర్జునుడు తన సోదరులతో పోరాడాలా వద్దా అనే సందిగ్ధంలో ఉన్నప్పుడు, అతను తన ఉద్దేశ్యాన్ని అతనికి గుర్తు చేశాడు. అతని భయం, సందేహాలను అధిగమించే పద్ధతులను అతనికి బోధించాడు. తద్వారా అర్జునుడు తన కర్తవ్యంపై దృష్టి సారించేలా చేశాడు.

**<u>మీ లక్ష్యాలకు కట్టుబడి ఉండండి:</u>**

కృష్ణుడు తన  జీవితంలో మూడు ఖచ్చితమైన లక్ష్యాల కోసం పని చేశాడు.

మొదటిది, 'పరిత్రాణాయ సాధూనాం' అంటే మంచి, క్షేమం / కళ్యాణం కోసం

రెండవది, 'వినాశాయచ దుష్కృతాం' అంటే చెడును (చెడు ఆలోచనను) నాశనం చేయడం

మూడవది, ధర్మ సంస్థాపన' అంటే మంచి సూత్రాలను స్థాపించడం మరియు బలోపేతం చేయడం.

మేనేజర్‌గా అన్వయించుకోవలసిన విషయం ఏమిటంటే స్పష్టమైన లక్ష్యాలను కలిగి ఉండాలని, వారి ఇంద్రియాలను నియంత్రించడానికి ఎప్పుడూ ఇతరులను అనుమతించకూడదు.

- **వ్యూహాత్మక విధానం:** కృష్ణ భగవానుడు వ్యూహాలను రచించడంలో నిష్ణాతుడు, తాను తన జీవితాంతం సమస్యా పరిష్కార విధానాన్ని ఉపయోగించాడు. శ్రీకృష్ణుడు తన వ్యూహాత్మక నైపుణ్యాలతో పాండవుల కోసం మహాభారత యుద్ధంలో విజయం సాధించాడు. విధానాలు రూపొందించడంలో, చర్యలు చేపట్టడానికి ప్రణాళిక వేయడంలో నైపుణ్యం ఉన్న వ్యక్తి యుద్ధంలో, రాజకీయాల్లో ఖచ్చితంగా గెలుస్తాడని అతను నిరూపించాడు. దీర్ఘకాలిక మరియు స్వల్పకాలిక లక్ష్యాలను సాధించడానికి కార్యాచరణ ప్రణాళిక ముఖ్యం.
- **చాకచక్యంగా భావ వ్యక్తీకరణ:** శ్రీకృష్ణుడు తన వాక్ శక్తి మరియు వక్తృత్వ నైపుణ్యాల ద్వారా పాండవులను చాలాసార్లు ప్రేరేపించాడు. కేవలం మంచి మాత్రమే చేస్తూ అదే సమయంలో న్యాయం సాధించడానికి కృషి చేసేలా వారిని అతను ప్రేరేపించాడు. నిజమైన నాయకుడు లేదా మేనేజర్ ఎల్లప్పుడూ తన సహోద్యోగులను మరియు సహచరులను ప్రేరేపించడానికి చొరవ తీసుకుంటాడు.
- వాస్తవిక మరియు ఆచరణాత్మక దృక్పథం: కృష్ణుడు రాజుగా, సర్వోన్నతుడిగా, ఉన్నప్పటికీ, తన జీవితాన్ని సరళంగా గడిపాడు. అతను ప్రజల మనిషి. నాయకుడు వినయంగా, ఉన్నతంగా, ఒదిగి ఉండాలి. ఇది పాటించిన అతను ఖచ్చితంగా అభివృద్ధి చెందుతాడు, పురోగతి సాధిస్తాడు.

కృష్ణుడు అన్ని దైవిక శక్తుల  స్వరూపం. కృష్ణ భగవానుని గురించి మాట్లాడటానికి జన్మాష్టమిని మించిన తగిన సందర్భం ఇంకేముంటుంది. జన్మాష్టమిని దేశ వ్యాప్తంగా గొప్ప ఉత్సాహంతో జరుపుకుంటారు. కృష్ణ జన్మాష్టమి ప్రాపంచిక భ్రమలలో ఖైదు అవడాన్నిసూచిస్తుంది. అతని బోధనలు శాంతి స్థాపనకు దోహదపడుతుంది. విష్ణువు అవతారం మంచి జనించడాన్ని చెడును (బయటి, లోపలి) నాశనం చేయడానికి  చిహ్నంగా నిలుస్తుంది.

శ్రీకృష్ణుడు, తన జీవితం ద్వారా సంపూర్ణ జీవితాన్ని ఎలా జీవించాలో ప్రదర్శించాడు. మనం చేసే పనుల ఉదాత్తమైనప్పుడు, వాటి ఫలితాల గురించి పట్టించుకోకుండా ఆ పనిని కొనసాగించమని చెప్పాడు.

**2. శ్రీ రాముడు:** రాముడిని "మర్యాద పురుషోత్తం" అని కూడా పిలుస్తారు. అతను సత్యానికి, సుగుణాలకు చిహ్నం, ఒక పరిపూర్ణ పుత్రుడుగా, ఒక పరిపూర్ణ జీవిత భాగస్వామిగా  అన్నింటి కంటే ముఖ్యంగా  పరిపూర్ణమైన పాలకుడిగా ఎటువంటి క్లిష్టమైన పరిస్థితులలోనైనా తన సత్య మార్గం నుండి ఎన్నడూ తప్పుకోలేదు.

రాముడు ప్రదర్శించిన ప్రధాన నాయకత్వ లక్షణాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

**భాగస్వామ్య నాయకుడు:** రామాయణం కథమొత్తం లో రాముడు భాగస్వామ్య నాయకుడిగా కనిపిస్తాడు. అతను తన నిర్ణయం తీసుకునే ప్రక్రియలో మొదట తన తోబుట్టువులను, తరువాత అతని సేనాపాతులను భాగస్వాములను చేస్తాడు. అతను తనకున్న అధికారంతో తన నిర్ణయాన్ని ఇతరులపై రుద్దడు. అందువలన అతను సానుకూల పని వాతావరణాన్ని సృష్టిస్తాడు.

**నిరాడంబరమైన, వినయపూర్వకమైన నాయకుడు:** నిరాడంబరతకు, వినయానికి మనిషి రూపం రాముడు. శబరి ప్రసాదించిన రుచిగల పండ్లను తినడం, రావణుని సోదరుడైన విభీషణుడిని - తన శిబిరంలోకి ఆప్యాయంగా ఆహ్వానించడం, రావణుడి వద్ద ఆయుధం లేనప్పుడు దాడి చేయకపోవడం మొదలైనవి నాయకుడిగా అతని వ్యక్తిత్వానికి ఉదాహరణలు. రాముడు ఎల్లప్పుడూ నిజమైన నాయకుడిగా ఖ్యాతిని పొందాడు. అతని సానుకూల ప్రభావాన్ని తన చుట్టూ వ్యాప్తి చేయగలిగాడు.

నిజాయితీ: రామాయణం అంతటా, అత్యంత ప్రతికూల పరిస్థితుల్లో కూడా రాముడు తన చిత్తశుద్ధితో రాజీపడిన ఒక్క ఉదాహరణ కూడా మనకు కనిపించదు. అతను తన తండ్రి ప్రమాణాన్ని నిలబెట్టుకోవడానికి సింహాసనాన్ని వదులుకున్న సందర్భంలేదా యుద్ధం తర్వాత విభీషణుడిని లంకకు రాజుగా చేసిన సందర్భం అతని లోతైన చిత్తశుద్ధికి నిజాయితీకి సూచికలు.

**దార్శనికతలో స్పష్టత:** రాముడు తనకు ఏమి కావాలో చాలా స్పష్టంగా చెప్పాడు. అతని లక్ష్యాలు, వాటిని సాధించడానికి అతను వెళ్ళే మార్గం చాలా స్పష్టంగా ఉన్నాయి.

**ఒక లక్ష్యం ఉండడం:** సీతను ఎలా తిరిగి పొందాలి లేదా తన పట్టాభిషేకం తర్వాత సామ్రాజ్యాన్ని ఎలా పరిపాలించాలి అనే విషయంలో స్పష్టత ఉంది. అతని లక్ష్యంలో ఉన్న ఈ స్పష్టత అతని సైన్యానికి ఆ లక్ష్యాన్ని సాధించే వరకు అత్యుత్తమంగా పోరాట పటిమను ప్రదర్శించడానికి సహాయపడింది. రాముడు వానర సేనతో లేదా విభీషణుడితో పొత్తు పెట్టుకోవడం కూడా అతని లక్ష్యం, అతని వ్యూహంలో భాగం.

**శక్తిని గుర్తించడం:** హనుమంతుడు, సుగ్రీవుని మొత్తం వానర సేన శక్తులు, సామర్థ్యాలను రాముడు అర్థం చేసుకున్నాడు. అతను దానిని ప్రోత్సహించాడు, బృందాన్ని ప్రేరేపించాడు. దాదాపు అసాధ్యమైనదిగా పరిగణించబడే పనిని, సముద్రం మీద వంతెనను నిర్మించడాన్ని, పూర్తి చేసేలా చేశాడు. ఈ రకంగా అతను సరైన వ్యక్తిని ఎంచుకోగలిగాడు, బాధ్యతలను అప్పగించగలిగాడు.

**తన సామర్థ్యాలపై నమ్మకం కలిగి ఉండడం:** సీతను తాను తిరిగి పొందలేడనే సందేహం రాముడికి ఎప్పుడూ కలగలేదు. అతను తనను తాను విశ్వసించాడు. అలాగే అస్తవ్యస్తంగా, ఓ పద్ధతి లేకుండా ఉండే వానర సైన్యంతో పని చేయించగల తన సామర్థ్యాన్ని కూడా అతను విశ్వసించాడు. నాయకుడిగా తనను తాను విశ్వసించడం చాలా అవసరం. మిమ్మల్ని, మీ సామర్థ్యాన్ని, మీ బలాన్ని మీరే విశ్వసించలేకపోతే, మరొకరు మిమ్మల్ని ఎలా నమ్ముతారు?

**ప్రతిభావంతమైన ప్రణాళికా రచయిత:** (మెటిక్యులస్ ప్లానర్) రామాయణం అంతటా మనం రాముని ఖచ్చితమైన ప్రణాళికా పటిమను చూస్తాము. సీతను వెతకడం కోసం వానర సైన్యాన్ని సమాయత్తం చేయడం నుండి జట్టులోని పెద్దల నుండి సలహాలు పొందడం (జాంబవంతుని నుండి), యువకుడు, శక్తివంతుడైన హనుమంతుడిని విశ్వసిస్తూ, యుద్ధ వ్యూహాన్ని రచించడం వరకు, ప్రతిదీ చక్కటి ప్రణాళికతో చేయబడింది. మీరు పథకం రచించడంలో చేయడంలో విఫలమైనప్పుడు, మీరు విఫలమయ్యేందుకు పథకం రచించినట్లే. ప్రణాళిక అనేది ప్రతి నాయకుడికి అవసరమైన ఒక కీలక నైపుణ్యం.

**సంక్షోభ నిర్వహణ:** రాముడి జీవితం పూలపాన్పు కాదు. శ్రీరాముడి జీవితంలో సీత అపహరణతో పాటు, యుద్ధంలో లక్ష్మణుడికి అయిన తీవ్ర గాయం లాంటి అనేక సంక్షోభాలు ఉన్నాయి. అయినప్పటికీ, అతను తన స్థైర్యాన్ని కోల్పోలేదు. అతను అన్ని ప్రతికూలతలను ప్రశాంతంగా, సంయమనంతో ఎదుర్కొన్నాడు, తగిన నిర్ణయాలు తీసుకున్నాడు. ఒక నాయకుడు తన నాయకత్వ కాలంలో ఖచ్చితంగా ఎదుర్కొనే ఒక విషయం-సంక్షోభం. అనేక సంక్షోభాలు కూడా ఉండవచ్చు. సంక్షోభాన్ని సంయమనంతో, ప్రశాంతంగా ఎదుర్కోవడం అనేది ప్రతీ నాయకుడు అలవరచుకోవలసిన ఒక ముఖ్యమైన గుణం. అలాగే, ఒక నాయకుడిగా, సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ప్రతిసారీ మీరు పరిష్కారాలను అందించలేరు. మీరు మీ బృంద నైపుణ్యాన్ని విశ్వసించాలి, ఏదైనా సంక్షోభ సమయంలో వారు మీకు మద్దతు ఇస్తారని నమ్మాలి.

**యుద్ధంలో ముందుండినడిపించడం:** రాముడు నైపుణ్యం కలిగిన ఒక యోధుడు. నైపుణ్యంలేని వానర యోధుల సైన్యాన్ని అతను ఎల్లప్పుడూ ముందుండి నడిపించాడు, అతను తన వానర

సైన్యానికి దిశానిర్దేశం చేశాడు, వారు అతనిని సంతోషంగా అనుసరించారు. అతని జీవితం, విలువల నుండి ప్రేరణ పొందిన చాలా మందికి రాముడు ఆదర్శప్రాయుడు. రాముడిని ఆదర్శంగా తీసుకున్న వారు కూడా గొప్పవారయ్యారు.

పైన పేర్కొన్న లక్షణాలన్నీ రాముడిని పరివర్తన నాయకత్వ శైలిలో స్పష్టంగా నిలిపాయి.

అనుచరులకు గుర్తింపు, స్వీయ భావనను కల్గించడం, సంస్థ గుర్తింపుకు అనుసంధానించడం ద్వారా పరివర్తన నాయకత్వం అనుచరులకు ప్రేరణ, ధైర్యాన్ని, కల్గిస్తుంది మరియు వారి పనితీరును మెరుగుపరుస్తుంది. అనుచరులు వారు నిమగ్నమైన ప్రాజెక్టు పట్ల వారి ఆసక్తిని పెంచడానికి ఒక రోల్ మోడల్‌గా ఉండటం, అనుచరులను తాము చేసే పనిని తమదిగా భావించేటట్లు మరింత ఎక్కువ బాధ్యతను తీసుకునేటట్లు సవాలు చేయడం, అనుచరుల బలాలు, బలహీనతలను అర్థం చేసుకోవడం వలన నాయకుడు తన అనుచరుల పనితీరును మెరుగుపరిచే పనులను ఇవ్వడంలో దోహదం చేస్తుంది.

పరివర్తన నాయకులు వివిధ పరిస్థితులకు అనుగుణంగా తమను తాము మలచుకోవడం, సమిష్టి స్పృహను పంచుకోవడం, స్వీయ-నిర్వహణ, ఉద్యోగుల బృందానికి నాయకత్వం వహిస్తూ స్ఫూర్తిదాయకంగా ఉండే సామర్థ్యాలలో దృఢంగా ఉంటారు.

**3. బుద్ధ భగవానుడు:** బుద్ధుడు తనను తాను నాయకుడిగా ఎన్నడూ భావించలేదు, బదులుగా తనను సంఘ సమాజంలో సభ్యునిగా తీసుకోవాలని అభ్యర్థించాడు. అతను తనను తాను రక్షకునిగా ఎప్పుడూ చెప్పుకోలేదు, బదులుగా అతను తనను తాను మార్గదర్శిగా లేదా గురువుగా మాత్రమే ప్రదర్శించుకున్నాడు.

**బౌద్ధ సిద్ధాంతం:** దాని అభ్యాసాన్ని, నాయకత్వంతో మిళితం చేసిన ప్రయత్నాలు చాలా అరుదుగా కనిపిస్తాయి.

మైత్రి (స్నేహం), కరుణ (కరుణ), ముదిత (సానుభూతితో కూడిన ఆనందం),బౌద్ధ తత్వశాస్త్రంలో కనిపించే సమాజ సంక్షేమం కోసం ఆలోచన సమర్థవంతమైన నాయకత్వానికి పునాది. అన్ని సంబంధాలకు, ప్రవర్తనకు స్నేహం, కరుణ ఆధారమని బౌద్ధ విద్య నమ్ముతుంది.

**4. మహాత్మా గాంధీ:** గాంధీజీ ఒక పరివర్తన నాయకుడు, ఎందుకంటే తన జీవితమంతా అనేక సార్లు, ప్రజలు నమ్మిన పనులను ప్రజల చేత చేయించడానికి ప్రజలను ఏకం చేయాల్సి వచ్చింది. అలా చేయడం సాధారణ నాయకుడిని, పరివర్తన నాయకుడిగా మార్చే రెండు అంశాలను స్పష్టం చేస్తుంది.

సాధికారత అంటే ప్రజలు విశ్వసించే దాని కోసం వారిని నిలబడేలా చేయడం. అంటే, మీరు ఎవరికైనా వారు చేసే పనులను గురించి లేదా వారి గురించి వారికి నమ్మకం, ధైర్యం కలిగించేలా చేయడం. ప్రజలను ఏకం చేయడానికి మహాత్ముడు అదే చేశాడు.

గాంధీ స్వయంగా అన్ని సమయాలలో ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. సత్యాగ్రహాన్ని (చట్టాన్ని అహింసాయుతంగా మరియు మర్యాదగా ఎదుర్కొనే మార్గం) ఉపయోగించుకోవడానికి ఆధ్యాత్మిక నాయకుడికి తగినంత విశ్వాసం, నమ్మకం ఉండాలి. ఎందుకంటే అతినికి ఒకవేళ నమ్మకం, విశ్వాసం లేకపోయినట్లయితే ఆయన సాధించిన ఈ గొప్ప పనులు ఎప్పటికీ సాధించలేకపోయేవాడు.

గాంధీ నిజానికి ఎన్నడూ పదవికి ఎన్నిక కాలేదు, పేపర్ పైన పేరు ఉన్న నాయకుడు కాదు, కానీ అతను ఏ పని చేసినా, అతను ఎల్లప్పుడూ ప్రజలను నాయకుడిగా, అందరిని ఐక్యంగా ఉంచడానికి ప్రయత్నించాడు. తద్వారా అతనికి పరిపూర్ణంగా, తగిన నాయకత్వ శైలిని పొందటానికి దారితీసింది. అతను పరివర్తన నాయకుడిగా సరిగ్గా సరిపోతాడు.

**5. APJ అబ్దుల్ కలాం:** APJ అబ్దుల్ కలాం నాయకత్వ శైలి సృజనాత్మక నాయకత్వం.

కొందరు కొందరికి మాత్రమే స్ఫూర్తినిచ్చారు. మొత్తం తరానికి స్ఫూర్తినిచ్చిన వారు చాలా అరుదు. అలా అరుదైన వారిలో ఒకరు డాక్టర్ APJ అబ్దుల్ కలాం.అతను శాస్త్రవేత్త, ఉపాధ్యాయుడు మరియు 2002-2007 మధ్య భారత రాష్ట్రపతి. అతను చాలా మంది జీవితాలను స్పృశించాడు. ఆలోచనా శక్తి, జ్ఞానం, అన్నింటి కంటే ముఖ్యంగా ఆత్మవిశ్వాసాన్ని కలిగి ఉండేలా చాలా మంది యువ మనస్సులను రగిలించాడు. ఆయన చేసిన సేవ సైన్సుకు కోసం మాత్రమే కాదు, అతని సాటిలేని వ్యక్తిత్వం కారణంగా కూడా ప్రజలు అతన్ని ఆరాధిస్తారు. ఈ గొప్ప నాయకుడిలో ఎన్నో స్ఫూర్తిదాయకమైన లక్షణాలు ఉన్నాయి.

ఇక్కడ, మేము A PJ అబ్దుల్ కలాం నమ్మిన 5 విలువలలో కొన్నింటి సారాన్ని ఇస్తున్నాము. అది మీకు మరింత విజయం సాధించడంలో, మెరుగైన వ్యక్తిగా ఎదగడంలో సహాయపడుతుంది.

- **సంసిద్ధంగా ఉండండి:** జీవితం ఎప్పుడూ మనం ఏర్పరచుకున్న మార్గాన్ని అనుసరించదు.

కొన్నిసార్లు, ఇది తన దారిలో తానే వెళుతుంది, దానిని మనం అనుసరించేలా చేస్తుంది. ఎప్పుడు ఏమి జరుగుతుందో మనకు ఎప్పటికీ తెలియదు. కాబట్టి, ఎల్లప్పుడూ మంచి కోసం, చెడు కోసం సిద్ధంగా ఉండండి. విజయం, వైఫల్యం సాపేక్షమైనవి. అవి ఒకే నాణేనికి రెండు ముఖాలు. మీ లక్ష్యాన్ని సాధించడానికి కష్టపడండి. మిమ్మల్ని మీరు ఎప్పుడూ తక్కువ చేసుకోవద్దు.

- **ధైర్యంగా ఉండండి, భిన్నంగా ఆలోచించండి:** APJ అబ్దుల్ కలాం ముఖ్యమైన జీవిత పాఠాలలో ఒకటి, “మీకు భిన్నంగా ఆలోచించేంత ధైర్యం ఉండాలి.” “ముఖ్యంగా యువతకు నా సందేశం ఏమిటంటే, విభిన్నంగా ఆలోచించే ధైర్యం, ఆవిష్కరించే ధైర్యం, అసాధ్యమైన వాటిని కనుగొనే ధైర్యం కలిగి ఉండాలి. ఎవరూ పయనించని మార్గంలో ప్రయాణించగలగాలి. సమస్యలను జయించి విజయం సాధించాలి” అని అన్నారు కలాం. తాము కలలు కనే ఇంజినీరింగ్ మరియు మెడికల్ కాలేజీలో ఒక్క సీటు కోసం లక్షలాది మంది విద్యార్థులు సిద్ధమవుతున్న, పోటీపడుతున్న మనలాంటి దేశంలో దృఢ నిశ్చయం, లక్ష్యం మాత్రమే ఆ కలను సాకారం చేయగలుగుతుందా? మీ మనస్సు, మీ ఆలోచనే ఇక్కడ ప్రభావాన్ని చూపిస్తుంది తప్ప మీరు పుస్తకాలతో గడిపిన గంటలు కాదు. మీ మనస్సును ఉత్తమంగా ఉపయోగించుకోండి, విభిన్నంగా ఆలోచించండి. మిగిలిన వారి నుండి మిమ్మల్ని విభిన్నంగా ఉంచే అంశాన్ని  గుర్తించండి.
- **వినయంగా ఉండండి:** ఇది జాబితాలో అగ్ర స్థానంలో ఉండాలి,  ఎందుకంటే ఇది లేనప్పుడు మిగతావన్నీ విఫలమవుతాయి. యావత్ దేశానికి అధిపతి అయినప్పటికీ వినయాన్ని కోల్పోకూడదని డాక్టర్ కలాం ఎల్లప్పుడూ నొక్కి చెప్పారు. ఎప్పటికైనా వినయం ఒక శక్తివంతమైన లక్షణం ఎందుకంటే అహంభావం ఎక్కడ విఫలమవుతుందో అక్కడ వినయం జయిస్తుంది.

  అత్యంత ప్రతిభావంతుడైన భారత పుత్రుడు APJ అబ్దుల్ కలాం, తన  గతాన్ని, తన దేశపు ఘన చరిత్రను ఎప్పటికీ మరచిపోని నిరాడంబరమైన గొప్ప మనిషి. అతను తన వినయంతో  దేశాన్ని ప్రేరేపించాడు. తనను ఎలా స్మరించుకోవాలని అనుకుంటున్నారు అని అడిగినప్పుడు, డాక్టర్ APJ అబ్దుల్ కలాం ఒక 'ఉపాధ్యాయుడిగా' అని స్పందించారు.
- **ఒక లక్ష్యాన్ని కలిగి ఉండండి:** డాక్టర్ కలాం ఎల్లప్పుడూ భారతదేశం కోసం మూడు దార్శనికత (vision)లను అనుసరించారు.

  <u>మొదటి దార్శనికత:</u> స్వాతంత్ర్యం. 1857లో జరిగిన మొదటి స్వాతంత్ర్య యుద్ధంలో భారతదేశానికి మొదటి దార్శనికత నెరవేరిందని ఆయన నమ్ముతారు.

  <u>రెండవ దార్శనికత:</u> భారతదేశ అభివృద్ధి. భారతదేశాన్ని 'అభివృద్ధి చెందిన' దేశంగా మార్చడానికి డాక్టర్ కలాం కలలు కన్న విజన్ 2020లో ఐదు రంగాలపై దృష్టి సారిస్తుంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, విద్య, ఆరోగ్యం, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ, వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, స్పేస్ మరియు డిఫెన్స్ టెక్నాలజీ వంటి వ్యూహాత్మక పరిశ్రమలు.

భారతదేశం ప్రపంచానికి అండగా నిలవాలి అనేది మూడవ దార్శనికత.

భారతదేశ విజన్ కోసం డా. కలాం నిస్సందేహంగా కష్టపడి పని చేశారు, ఎన్నో ప్రయత్నాలు చేశారు. అతను కృషి, దృఢత్వం, సానుకూల దృక్పథానికి ఉదాహరణగా జీవించాడు. ప్రజలు అతన్ని అత్యంత ప్రియమైన అధ్యక్షుడిగా గుర్తుంచుకుంటారు. సైన్స్, టెక్నాలజీ అభివృద్ధి కోసం అతను చేసిన కృషి వలన అతనిని "మిస్సైల్ మ్యాన్" అని పిలుస్తారు. APJ అబ్దుల్ కలాంలోని ఈ విలువలు చాలా స్ఫూర్తిదాయకమైనవి, ప్రేరణాత్మకమైనవి.

- **ప్రజలతో సంబంధాలను కలిగి ఉండడం:** రాష్ట్రపతిగా పదవీ విరమణ తర్వాత కూడా డాక్టర్ APJ అబ్దుల్ కలాంకు ప్రసంగాల అభ్యర్థనలు వచ్చేటివి. ముఖ్యంగా విద్యా సంస్థలలో తాను బిజీగా ఉండే ఏర్పాటు చేసుకున్నారు. విభిన్న నేపథ్యం కలిగిన ప్రజలతో మమేకమయ్యే అసాధారణ సామర్థ్యం అతని సొంతం. తనతో పాటు పనిచేసే వారందరితో మాత్రమే కాక దేశం మొత్తంతో ఆయనకున్న అనుబంధాన్ని బట్టి మనం APJ అబ్దుల్ కలాంలోని కొన్ని విలువలను గుర్తించి అనుసరించాలి.

అతను ప్రతి ఒక్కరితో కనెక్ట్ అవ్వమని, సానుకూల ఆలోచనలను వ్యాప్తి చేయమని ప్రజలకు బోధించాడు. తన స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలతో దేశంలోని ప్రతి ఒక్కరినీ చైతన్యపరిచిన వ్యక్తి. దేశాన్ని అభివృద్ధి చేయడం తమ బాధ్యతగా భావించి విధేయతతో, చిత్తశుద్ధితో యువత ఆ దిశలో పని చేయాలని బోధించారు. అతని స్ఫూర్తిదాయకమైన జీవితమే గొప్ప ప్రేరణ. అతను భారతదేశానికిమాత్రమే నాయకుడు కాదు.అతను ప్రపంచానికే నాయకుడు.

APJ అబ్దుల్ కలాం విలువలు, ఆయన అందించిన సేవలు, శక్తివంతమైన భారతదేశం కోసం ఆయన దార్శనికత, జీవితం పట్ల అతని దృక్పథం, ఎంతో స్ఫూర్తిదాయకం.

సృజనాత్మక నాయకుడికి నిజాయితీతో పని చేయడం, గౌరవంతో విజయం సాధించడం అనే లక్ష్యాలు ఉంటాయి. లక్ష్యాలను సాధించడానికి నాయకులకు చాలా ముఖ్యమైన మూడు విషయాలు అవసరం, అవి- విజన్, మిషన్, రియలైజేషన్. కలాం సృజనాత్మక నాయకుడుగా నిరంతరం నిలిచిపోయాడు. అతను భారతదేశం 2020 యొక్క భవిష్యత్తు కోసం ఒక మిషన్‌ను సృష్టించాడు.

**6. స్వామి వివేకానంద:** స్వామి వివేకానంద బహుముఖ ప్రజ్ఞాశాలి మాత్రమే కాదు, ఆయన తాను ఉన్న కాలం కంటే చాలా ముందుండేవారు. అతను మానవత్వం ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకున్నాడు. కార్యకారక పద్ధతిని ఉపయోగించి అతను సమస్యలను గుర్తించాడు. కేవలం తక్షణ ఉపశమనం అందించడమే కాక భవిష్యత్తులో కూడా పనికి వచ్చే పరిష్కారాలను చూపించాడు.

అతను ఒక సంఘ సంస్కర్త, జాతీయవాది, మేనేజ్మెంట్ నిపుణుడు. మానవ జాతిని ఉన్నతీకరించడం, తదనంతరం అన్ని పరిస్థితులను, పరిసరాలను జయించడం అతని ఆశయం. ఈ విశిష్ట లక్షణాలు అతన్ని అత్యున్నతమైన నాయకుడిని చేశాయి. వంద సంవత్సరాల క్రితం రామకృష్ణ మిషన్‌ను ప్రారంభించినప్పుడే స్వామిజీ సేవక నాయకత్వాన్ని (servant leadership) సాధన చేశారు. శ్రీ రామకృష్ణుడు మానవ జాతికి ఈ క్రింది సందేశాన్ని ఇచ్చాడు.

***"శివ జ్ఞానే, జీవ సేవా" అంటే భగవంతుడు ప్రతి చోటా ఉన్నాడు. ప్రతి మనిషిలో దైవ స్వరూపం ఉంటుంది.***

స్వామి వివేకానంద ఈ సందేశాన్ని కొత్త రకంగా వివరించారు, "ఇప్పటి వరకు మీరు మంత్రాలను విన్నారు. మీరు విన్న మంత్రాలు ఏమిటి? మాతృ దేవో భవ, పితృ దేవో భవ, ఆచార్య దేవో భవ, అతిథి దేవో భవ. నేను మీకు కొన్ని అదనపు మంత్రాలను ఇస్తున్నాను, ఇవి ఆధునిక యుగానికి మరింత ముఖ్యమైనవి. అవి: దరిద్ర దేవో భవ, రోగీ దేవో భవ.

పేదవారిలో ఉన్న స్వామిని పూజించండి, రోగులలో ఉన్న భగవంతుడిని ఆరాధించండి. ఇది మానవ రూపంలో భగవంతుడిని సేవించే చర్య. మనం సామాజిక సేవ చేయడం లేదు. కానీ గుడిలో, చర్చిలో, మసీదులో ఉన్న దేవుడిని పూజించాలనే ప్రయత్నం చేస్తున్నాం. పేదవారిలో, అనారోగ్యంతో ఉన్నవారిలో అదే దేవుడు ఉంటాడు. కాబట్టి అతను "పనే పూజ" అనే కొత్త మంత్రాన్ని ఇచ్చాడు. పని చేయడం అంటే ఊహలలో విహరించడం అనే మిథ్య కాదని నిజంగా పని చేయడమే పూజ చేయడం అనే భావన ఇచ్చాడు. అంతేకాదు అతను 'పని'ని పూజగా మార్చడానికి కొత్త, సంపూర్ణమైన మార్గాన్ని ఇచ్చాడు. అతనికి, ఒకే భగవంతుడు ప్రతి చోటా ఉన్నాడు. భగవంతుడు ప్రతి చోటా, ప్రతి మనిషి లోపల ఉన్న ఒకే సార్వత్రిక చైతన్యం. ఒకరే అనేకులు, అనేకులు ఒకరే అనే భావన వాస్తవం అయితే ఏం జరుగుతుంది? ఇప్పుడు కేవలం పూజా విధానాలు మాత్రమే కాదు, పనులు చేసే విధానాలకు పూజించడం జరుగుతుంది.

**7. రవీంద్రనాథ్ ఠాగూర్:** గురుదేవులు రవీంద్రనాథ్ ఠాగూర్ ఒక దార్శనిక నాయకుడు.

అతను మేధావుల కుటుంబంలో జన్మించిన గొప్ప నాటక రచయిత, కవి, సృజనాత్మక చిత్రకారుడు. అతని తండ్రి, మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్, ఒక తత్వవేత్త, బ్రహ్మసమాజ ఉద్యమంలో ప్రసిద్ధి చెందిన వ్యక్తి. ఒక శతాబ్దం ముందే జన్మించినప్పటికీ ఠాగూర్ ఆలోచనలు కాలాలకు అతీతంగా ఉన్నాయి. ఇప్పటికీ అంతే అర్థవంతంగా, ఉపయుక్తంగా ఉన్నాయి.

అతను మానవతావాదం, పర్యావరణవాదం మరియు సామ్రాజ్య వ్యతిరేక వైఖరిని సమర్థించాడు. అతను నాడు పేర్కొన్న సిద్ధాంతాలు ప్రపంచానికి నేడుతక్షణ అవసరం. ఉన్నత చదువులు చదవడానికి, అతను ఇంగ్లాండ్‌కు వెళ్లాడు, ఆ తరువాత చదువు మానేశాడు. అతను సాంప్రదాయ బోధనా పద్ధతుల పట్ల చాలా విముఖత చూపాడు.

అతను పాశ్చాత్య వ్యతిరేక వైఖరిని అవలంబించాడు. బ్రిటీష్ వలస సామ్రాజ్యానికి బహిరంగంగానే వ్యతిరేకించాడు. ఈ వ్యతిరేకత అతను విద్యపై రాసిన తత్వశాస్త్రంలో కూడా విపులంగా వ్యక్తీకరించబడింది. వ్యక్తి అభివృద్ధిలో ప్రకృతి కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. సాహస యాత్రలు, విహార యాత్రలు, సహజ వాతావరణంతో పరస్పర చర్యలు సృజనాత్మకతను పెంచుతాయి. 21వ శతాబ్దంలో ఎంతో అవసరమైన ప్రకృతి ప్రాముఖ్యతను ఠాగూర్ అప్పుడే గుర్తించాడు.

అతను పర్యావరణవేత్త మాత్రమే కాకుండా గొప్ప మానవతావాది కూడా. అతను ఉపాధ్యాయుడు, విద్యార్థి మధ్య ఆరోగ్యకరమైన సంబంధం పెంపొందాలని విశ్వసించాడు. ఠాగూర్ వృత్తిపరమైన విలువలు కూడా స్పష్టంగా నిర్వచించాడు. ఉపాధ్యాయుడు అంటే అధికారిలా కాక ఒక ఉపాధ్యాయుడు ఆదర్శ పౌరునికి ఉదాహరణగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు.

అతను సాంస్కృతిక అధ్యయనాల ప్రాముఖ్యతను, మాతృభాష ప్రాముఖ్యతను నొక్కి చెప్పాడు. అతని దృష్టిలో విద్య, కేవలం మేధోపరమైనఎదుగుదల మాత్రమే కాక ఆర్థిక, ఆధ్యాత్మిక వృద్ధి కూడా. ఠాగూర్ స్థాపించిన శాంతినికేతన్ అనే సంస్థ ఈ సూత్రాలపై ఆధారపడింది.

## ప్రధానోపాధ్యాయులు - నాయకత్వ శైలులు

పాఠశాల నాయకులు ప్రత్యేకించి ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు సంబంధించి క్రియాశీలకమైన ఆలోచన విధానం సవాలతో కూడిన పరిస్థితులలో పాఠశాలల అభివృద్ధికి మరియు విజయాన్ని ప్రోత్సహించడానికి పాఠశాల సిబ్బందికి అవసరమైన ప్రేరణ నిబద్ధతను పెంపొందించడానికి మద్దతు ఇవ్వడం మరియు మెరుగుపరచడం వంటి సానుకూల పాఠశాల సంస్కృతిని రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తారు.

**పాఠశాల నాయకులు ఎదుర్కొంటున్న సవాళ్లు:**

ఎ. స్థిరంగా మంచి బోధన మరియు అభ్యసనానికి భరోసా ఇవ్వడం.

బి. విస్తృత మరియు సమతుల్యత కలిగిన పాఠ్యప్రణాళికలో ప్రాథమిక జ్ఞానం మరియు నైపుణ్యాలను ఏకీకరణ చేయడంలో మంచి అవగాహన కలిగి ఉండడం.

సి. ప్రవర్తన మరియు హాజరు నిర్వహణ.

డి. వ్యూహాత్మకంగా వనరులను పరిసరాలను వినియోగించడం మరియు పర్యావరణాన్ని రక్షించడం.

ఈ. పాఠశాలను ఒక ప్రొఫెషనల్ లెర్నింగ్ కమ్యూనిటీగా నిర్మించడం.

ఎఫ్. అభ్యసనకు మరియు అభ్యసనం కొనసాగించడానికి నూతన అవకాశాల కోసం తల్లిదండ్రులు మరియు సమాజ మద్దతును ప్రోత్సహించడానికి పాఠశాలకు మించిన భాగస్వామ్యాలను అభివృద్ధి చేయడం.

**విజయవంతమైన న్యాయపత్రం ముఖ్య అంశాలు ఇలా గుర్తించబడ్డాయి:**

a. దార్శనికత విలువలు మరియు దిశను నిర్వచించడం

b. బోధన మరియు అభ్యసనం కోసం పరిస్థితులను మెరుగుపరచడం

c. సంస్థ పునఃరూపకల్పన- పాత్రలు మరియు బాధ్యతలను సమలేఖనం (align) చేయడం

d. బోధన మరియు అభ్యసనం మెరుగుపరచడం.

e. పాఠ్యప్రణాళికను పునఃరూపకల్పన మరియు మెరుగుపరచడం

f. ఉపాధ్యాయుల నాణ్యతను పెంచడం (వారసత్వ ప్రణాళికతో సహా)

g. పాఠశాలలోని వ్యక్తులతో సంబంధాలను నిర్మించడం

h. పాఠశాల వెలుపల సంఘంతో సంబంధాలను నిర్మించడం

i. ఉమ్మడి విలువలకు ప్రాధాన్యత ఇవ్వడం

చాలా మంది అధ్యాపకులను ఎవరైనా అడిగితే తమ పాఠశాలకు ప్రిన్సిపల్/ ప్రధానోపాధ్యాయుడే నాయకుడు అని చెబుతారు. ఇది చాలా నిజం పాఠశాల వాతావరణంపై ప్రిన్సిపల్/ ప్రధానోపాధ్యాయుడే ప్రభావం అపారమైనది. మంచి నాయకులు ఇతరులను నాయకులుగా మారడానికి శక్తిని ఇస్తారు. మరియు శిక్షణ ఇస్తారు. పాఠశాల నాయకుడి నాయకత్వం శైలి ఏదైనప్పటికీ అంతిమ లక్ష్యం అదే. ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తమ సామర్థ్యాలను ఉత్తమంగా సాధించడంలో మరియు ప్రదర్శించడంలో పాఠశాల నాయకుడు సాయం చేస్తాడు. ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి నిస్సందేహంగా అనేక మార్గాలు ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ విద్యా నాయకత్వ స్థానంలో ఉన్న ఎవరికైనా అదే ఆశించిన ఫలితం. నాయకత్వపు శైలి మొత్తం సంస్థకు ఒక నేపథ్యాన్ని ఏర్పరుస్తుంది. కాబట్టి నాయకత్వం పాఠశాలపై గణనీయమైన ప్రభావాన్ని చెబుతుంది. ఉదాహరణకు నాయకత్వం యొక్క ప్రజాస్వామ్య శైలి విద్యా నాయకత్వానికి కచ్చితంగా అనుకూలంగా ఉంటుంది. ఎందుకంటే ఇది నాయకుడు పరస్పర సహకారాన్ని నొక్కి చెప్పే శైలి. విద్యారంగంలో పరస్పర సహకారం కీలకం. మరోవైపు ఒక పరివర్తన నాయకత్వం అనేది సంస్థ కోసం దార్శనికతను సంగ్రహించడానికి దారి తీసేవారికి స్ఫూర్తినిస్తుంది. ఈ సందర్భంలో ఆ పాఠశాల యొక్క దార్శనికతను ఫలవంతం చేయడానికి సాధికారత కలిగి ఉంటుంది. ఈ నాయకత్వ శైలిని అమలు చేసే నిర్వాహకులు తమ పాఠశాలలో తగిన శక్తి మరియు ఉత్సాహాన్ని నింపుతారు. చివరగా సేవకుడి పాఠశాల నాయకుడిగా తమ పాఠశాల సంఘంలోని విద్యార్థులు,

తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులకు అందరికీ విద్యా అనుభవాన్ని మెరుగుపరచడానికి నిరంతరం మార్గాలను అన్వేషించడం ద్వారా సేవ చేస్తారు. సమర్థవంతమైన విద్యా నాయకుడు నిస్వార్థంగా వారి సమయం మరియు వనరులను విద్యార్థులకు ఉత్తమమైన వాటిని అందజేయడానికి ప్రయత్నిస్తాడు. నాయకత్వం బాగా చేయడానికి ఆ వ్యక్తికి బాధ్యత కలిగి ఉండడం చాలా అవసరం. విద్యలో నాయకత్వం ఎందుకు ముఖ్యం అని మీరు ఆలోచిస్తున్నట్లయితే మీకు ఇప్పుడు స్పష్టమైన ఆలోచన వచ్చి ఉండాలి. విద్యార్థులకు అభ్యసనానికి అనుకూలమైన వాతావరణాన్ని అందించడానికి పాఠశాలలో సమర్థవంతమైన నాయకత్వ పద్ధతులను ఉపయోగించడం చాలా ముఖ్యం. విద్యలో ఉత్తమ నాయకత్వం ఏదీ లేదు. విభిన్న నాయకత్వ పద్ధతుల్లో ప్రతి ఒక్కటి సమయానుకూలంగా అవసరాన్ని బట్టి వేరువేరు పరిస్థితులలో ఉపయోగించబడవచ్చు. మీ పరిశోధనలో మీరు కనుగొనిన అనేక ఇతర శైలిలు ఉన్నాయి. అయితే ఇవి సాధారణంగా పాఠశాలల్లో అభ్యసించే వాటికి కొన్ని ఉదాహరణలు. నాయకత్వం యొక్క గణనీయమైన ప్రభావం పాఠశాలపై ఉన్నందున సమర్థవంతమైన పాఠశాల నాయకత్వం అంటే ఏమిటో మరియు దానిని ఎలా అమలు చేయాలో నిర్ణయించడం చాలా ముఖ్యం. స్కూల్ లీడర్ ను ప్రభావంతంగా చేసే వాటిని గుర్తించడానికి ప్రయత్నించడం సవాలుగా ఉంటుంది. అయినప్పటికీ స్థిరంగా ప్రభావంతమైన పాఠశాల నాయకుల లక్షణాలు మరియు ప్రవర్తనలను అధ్యయనం చేయడం ద్వారా సమర్థవంతమైన లక్షణాలను బహిర్గతం చేసే కొన్ని సాధారణ అంశాలను గమనించవచ్చు.

## ముగింపు

నాయకత్వ శైలి మన వ్యక్తిగత ఇష్టాలతో పేళ్ళూనుకొని ఉంటుంది. అది మారడం కొంచెం కష్టం. అలా అని ప్రయత్నించకూడదని కాదు. మీ సహజ నాయకత్వ శైలిని అర్థం చేసుకోవడం - ఇతర శైలులు సమర్థవంతంగా ఎక్కడ పనిచేస్తాయో తెలుసుకోవడం - మీ నైపుణ్యాలను విస్తరించి మీరు మెరుగైన నాయకుడు అవ్వడంలో దోహదం చేస్తాయి.

## మీ నాయకత్వం రూపొందించుకోవడానికి చిట్కాలు

**మిమ్మల్ని మీరు తెలుసుకోండి:** మీ ఆధిపత్య నాయకత్వ శైలిని తెలుసుకోవడం ద్వారా ప్రారంభించండి. మీరు ఆదేశాలివ్వడాన్ని లేదా అధికారం అప్పగించడాన్ని ఇష్టపడతారా? లేదా మీ ప్రాధాన్యతలు ఈ రెండింటి మధ్యలో ఎక్కడైనా ఉన్నాయా? మీ విశ్వసనీయ సహోద్యోగులను అడిగి మీ నాయకత్వ బలాలను తెలుసుకోండి/ లేదా నాయకత్వ మదింపు జరపండి. మీరెవరు? మీ సామర్థ్యం ఎంత? మీ లక్ష్యమేంటి? మీ నాయకత్వం ఎంచుకోవడం, నిర్వహించడం, అభివృద్ధి చేయడంలో ఈ ప్రశ్నలు ముఖ్యపాత్ర వహిస్తాయి. అలాగే రెండు అంశాల్లో ప్రతిబింబిస్తాయి.

మొదటిది, మీరు నిజాయితీగా ఉండాలి. మీ సామర్థ్యాల గురించి తెలుసుకొని ఉండాలి. మీరు నమ్మిన వ్యక్తి, సలహాదారు, సిబ్బంది చెప్పే పరిపుష్టిని వినడానికి సిద్ధంగా ఉండండి. మరీ ముఖ్యంగా మిమ్మల్ని మీరు మూల్యాంకనం చేసుకోండి.

రెండవది, మీరు మీ నమ్మకాలను గుర్తించి నిజాయితీగా ఉండాలి. మీరు ఏదైనా నాయకత్వ శైలిని నిజంగా నమ్మితే, మీరు మీ ఆలోచనలు, ప్రవర్తనలు ఆ శైలికి తగినట్టుగా మార్చుకుంటారు.

**మీ ఉద్యోగులను తెలుసుకోండి:** నీ ఉద్యోగులతో ఎలా మాట్లాడతారనేది నేరుగా మీ నాయకత్వ శైలికి సంబంధించింది. ఉద్యోగుల వ్యక్తిత్వాలు, నిర్దిష్ట ప్రాజెక్టుకు సంబంధిత పరిస్థితులకు అనుగుణంగా మారడం చాలా ముఖ్యం. ఉదాహరణకు స్వయంప్రతిపత్తితో పనిచేస్తున్న ఉద్యోగులకు డెలిగేటివ్ నాయకత్వ విధానం బాగుంటే కొత్తగా చేరి, స్పష్టమైన ఆదేశాల కోసం చూస్తున్న వారికి నిరంకుశ విధానం పనిచేయవచ్చు.

**నాయకత్వ శైలులను తెలుసుకోండి:** నిరంతరం కొనసాగుతూ ఉండే నాయకత్వ శైలుల గురించి పరిచితులు కండి. మీకు, మీ వృత్తికి సంబంధించిన వివిధ పరిస్థితులలో ఏవి ఉత్తమంగా పనిచేస్తాయో దృష్టి కేంద్రీకరించండి. మీరు ఏ కొత్త నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలి? ఉదాహరణకు మీరు ఒక పేస్ సెట్టర్ గా ఉండడానికి ఇష్టపడితే అనుబంధ నాయకత్వం నైపుణ్యాలను నేర్చుకోవడం తెలివైన పని. కొత్త నైపుణ్యాలను గుర్తించి వాటిని మీ నాయకత్వ విధానాల్లో అమలు చేయండి.

సంస్థ లక్ష్యాలను సాధించడానికి నాయకత్వ శైలి ఒక పద్ధతి, ఒక రూపం. వృత్తిలో, వ్యాపార రంగంలో జరిగే ప్రతిదాన్ని ఎవరు అంచనా వేయలేరు. కనుక వివిధ పరిస్థితులకు అనుగుణంగా మీ నాయకత్వంతో శైలి లేదా కొన్ని శైలులను ఎంపిక చేసుకోవడంలో మీరు స్థిరంగా, తెలివిగా, నమ్మకంగా ఉండాలి. ఆదర్శ నాయకత్వ శైలి కేవలం నాయకుని వ్యక్తిత్వంపైనే కాకుండా జట్టు సభ్యులు, పరిస్థితులపై ఆధారపడుతుంది.

## మిమ్మల్ని మీరు పరీక్షించుకోండి

కింద నాయకుల జాబితా ఉంది.

మీ అభిప్రాయం ప్రకారం వారి నాయకత్వ శైలి ఏమిటి? మీరు వారికి ఆపాదించిన నాయకత్వ శైలిని కారణాలతో సమర్థించండి.

| క్ర.సం. | నాయకుడు | నాయకత్వ శైలి |
|---|---|---|
| 1 | మహాత్మా గాంధీ | |
| 2 | నెల్సన్ మండేలా | |
| 3 | విన్సటన్ చర్చిల్ | |
| 4 | మార్టిన్ లూథర్ కింగ్ | |

| క్ర.సం. | నాయకుడు | నాయకత్వ శైలి |
|---|---|---|
| 5 | మదర్ థెరెసా | |
| 6 | నెపోలియన్ బోన పార్టీ | |
| 7 | అబ్రహం లింకన్ | |
| 8 | దలైలామా | |
| 9 | కృష్ణ భగవానుడు | |
| 10 | బుద్ధ భగవానుడు | |
| 11 | అలెగ్జాండర్ చక్రవర్తి | |
| 12 | మహారాజ రంజిత్ సింగ్ | |
| 13 | అశోక చక్రవర్తి | |
| 14 | నరేంద్ర మోడీ | |
| 15 | వ్లాదిమర్ పుతిన్ | |

## రిఫరెన్సులు

**References for – Leadership styles**

Burns, J. M. (2003). Leaders, who changed the World. New Delhi: Penguin Viking.

Dale Carnegie (2018). The Leader in You. New Delhi:  Prabhat Prakashan.

Razik, T.A. & Swanson, A.D. (2010). Fundamental Concepts of Educational Leadership and Management (3rd Ed.). New York: Allyn & Bacon.

Michael Hansbury. (2009). The Quality of Leadership. New Delhi: Epitome Books

**Internet resources**

Braden Becker (2022) Successful school leadership as retrieved from https://www.education developmenttrust.com/EducationDevelopmentTrust/files/a3/a359e571-7033-41c7-8fe7-9ba 60730082e.pdf

Kendra Cherry (2022). How to Lead: 6 Leadership Styles and Frameworks as retrieved from https://www.verywellmind.com/leadership-styles-2795312#:~: text=Some%20of%20the% 20 most%20widely,and%20managing%20groups%20of%20people.

Sophia Demetriades Toftdahl (2020).The 7 Most Common Leadership Styles (and How to Find Your Own) as retrieved from https://www.linkedin.com/pulse/7-most-common-leadership-styles-how-find-your-own-sophia#:~:text= The% 20seven % 20 primary % 20 leadership%20styles,(7)%20Laissez%2Dfaire.